بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly BADAR Qadian

www.akhbarbadrqadian.in

**11 జులై 2024 క్రీ, శ. - 11 వఫా 1403 హి, శ.**

**05 మెహర్రం 1446 హి,ఖ.**

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

సంపుటి: **9**

సంచిక : **28**

వార్షిక చందా 600/-రూ॥


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

اِنَّ اللّٰہَ لَہٗ مُلۡکُ السَّمٰوٰتِ
وَالۡاَرۡضِ ؕ یُحۡیٖ وَیُمِیۡتُ ؕ
وَمَا لَکُمۡ مِّنۡ دُوۡنِ اللّٰہِ
مِنۡ وَّلِیٍّ وَّلَا نَصِیۡرٍ ﴿۱۱۶﴾

**అనువాదం:** నిశ్చయముగా భూమ్యాకాశముల ప్రభుత్వం అల్లాహ్‌దే. అతడు బ్రతికించును, చంపును కూడ. మీ కొరకు అల్లాహ్ తప్ప మరెవడు మిత్రుడు గాని, సహాయకుడు గాని లేడు.

**( తౌబహ్: 116)**

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

**ఇదే సత్యం, ముమ్మాటికి ఇదే సత్యం, అదేమనగా, ఎప్పుడైతే అల్లాహ్ జల్లషఅనహు తన ఉనికిని గూర్చి తానే తెలియ జేసుకున్న రోజున మానవునికి దేవునిపై సంపూర్ణమైన విశ్వాసం కల్గడం ప్రారంభమవుతుంది.**

**ఉపదేశము: సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం.**

దేవున్ని అభిమానించేవారు మాలో అనేక మంది ఉన్నారు అని అన్ని జాతుల వారు ప్రకటనలు చేస్తుంటారు. కాని దేవుడు కూడ వారిని అభిమానిస్తున్నాడా? లేడా? అనేది నిరూపించబడ వలసిన అంశం. దేవుడు అభిమానిస్తున్నాడనుటకు నిదర్శనం ఏమిటనగా, దేవుని ఉనికిని సంపూర్ణ స్థాయిలో విశ్వసించకుండా మానవున్ని అడ్డుకునే మరియు మసకబారిన, అంధాకారమయమైన జ్ఞానంతో దేవుడున్నాడనే విశ్వాసం వరకే పరిమితం చేసే, కొన్ని సందర్భాలలో ఏదేని పరీక్ష కారణంగా దేవుని ఉనికినే తిరస్కరించుటకు కారణమయ్యే ఏయే పరదాలు అడ్డుగా ఉన్నాయో అట్టి పరదాలను అతడు ముందుగా హృదయంలో నుండి తొలిగిస్తాడు. ఆ పరదాలను తొలిగించడం వలన దైవసంభాషణల పరంపర కొనసాగుతుంది తప్ప మరేలాంటి నష్టము వాటిల్లదు. ఆ విధముగా ఆరోజున మానవుడు నిజమైన దైవజ్ఞానపు చెలిమలో ఈదుతుంటాడు. ఏ రోజున అల్లాహ్ తాలా అతడిని ఉద్దేశించి అనల్ మౌజూదున్ (నేను ఉన్నాను) అని అతనికి శుభవార్తను అందజేస్తాడో, ఆ నాటి నుండి మానవుని పరిజ్ఞానం కేవలం ఊహాజనకము, ఆశజనకము లేదా కల్పితముల వరకే పరిమితం కాకుండా ఒకస్థాయిలో దేవున్ని చూస్తున్నంతగా మానవుడు దేవునికి దగ్గరవుతాడు. ఇదే సత్యం, ముమ్మాటికి ఇదే సత్యం, అదేమనగా, ఎప్పుడైతే అల్లాహ్ జల్లషఅనహు తన ఉనికిని గూర్చి తానే తెలియ జేసుకున్న రోజున మానవునికి దేవునిపై సంపూర్ణమైన విశ్వాసం కల్గడం ప్రారంభమవుతుంది. మరల దేవుడు అభిమానిస్తున్నాడు అనుటకు రెండవ నిదర్శం ఏమిటనగా, తన ప్రియమైన దాసులకు కేవలం తాను ఉన్నాను అనే సమాచారాన్ని తెలియజేయడమే కాకుండా తన దయానుగ్రహాలను ప్రత్యేకించి వారిపై కురిపిస్తుంటాడు. మరల అదే విధముగా చూడడానికి అసాధ్యమనించే వారి దుఆలను ఆలకించి తన దైవవాణి, సువార్త వాణుల ద్వారా వారికి (అనుగ్రహిస్తాను అనే) విషయాన్ని తెలియ జేస్తాడు. ఫలితముగా తమ దేవుడు సర్వశక్తివంతుడని, తమ దుఆలను ఆలకిస్తాడని, ఆమోదించిన విషయాన్ని కూడ తెలియజేస్తాడని, అంతేగాకా తమ సమస్యల నుండి తమకు మోక్షాన్ని కల్పించుతాడని అప్పుడు వారి మనస్సులు సంతృప్తి చెందుతాయి. అలా ఆనాటి నుండి వారికి మోక్షమార్గపు విధానం కూడ అర్ధమవుతుంది. మరియు దేవుని ఉనికిని గూర్చి అవగాహన పెరుగుతుంది. నిజానికి మేల్కొపడానికి, హెచ్చరించడానికి కొన్ని సార్లు అన్యులకు కూడ సత్యస్వప్నాలు వస్తుంటాయి. కాని వాటి స్థాయి, వైభవం మరొక విధముగా ఉంటుంది. దేవుడు కేవలం తన ప్రత్యేక దాసులతోనే తన సంభాషణల పరంపరను కొనసాగిస్తాడు. తన ప్రత్యేక దాసులు ఎప్పుడైతే దుఆలు చేస్తారో అప్పుడే దేవుడు తన దైవశక్తులతో వారిపై ప్రకటితమవుతాడు. తన స్పూర్తిని వారిలో అవతరింపజేస్తాడు. వారి దుఆలు ఆమెదించబడిన విషయాన్ని ప్రేమామృతమైన పదాలతో వారికి తెలియజేస్తాడు. ఎవరితోనైతే దేవుడు ఈ విధమైన సంభాషణల పరంను అధికాధికముగా కొనసాగిస్తాడో వారిని ప్రవక్తలని లేదా దైవాంశసంభోదితులని పిలుస్తుంటారు. **(మల్ఫూజాత్ సంపుటి 2, పేజి 16. ఖాదియాన్ 2018)**

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

(2588) హజ్రత్ ఆయిషా రజియల్లాహ్ అన్‌హా ఇలా తెలిపారు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనారోగ్యమునకు గురైనారు. ఆ అనారోగ్యం ఇంకా తీవ్రతరమైనది. కావున అట్టి అనారోగ్య రోజులలో హుజూర్ (స) నా ఇంట్లో ఉండడానికి మిగిలిన సతీమణులను అనుమతి అడిగారు. అందుకు వారు అనుమతించారు. ఆ సమయంలో హుజూర్ (స) ఇద్దరు వ్యక్తుల సహాయంతో బయటికి వచ్చారు. హుజూర్ (స) కాళ్ళు నేలకు రానుకపోవడం వలన గీతలు వడ సాగాయి. ఆ సమయంలో హుజూర్ (స) ను హజ్రత్ అబ్బాస్ రజి మరియు మరొక అనుచరుడు తమ భుజాలపై హుజూర్ (స) చేతులు వేయించుకొని తీసుక వచ్చారు.

(2589) ఇబ్నే అబ్బాస్ రజి ఇలా ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. కానుకాలను తిరిగి తీసుకునేవారి పోలిక కుక్కను పోలి ఉండును. అది తిన్నది వాంతులు చేసుకుంటుంది. మరల దానినే తింటుంది.

(2590) హజ్రత్ అస్మా రజియల్లాహు అన్‌హా ఇలా ఉల్లేఖించారు. నేను ఇలా విన్నవించుకున్నాను. ఓ రసూలుల్లాహ్ ! జుబైర్ తీసుకవచ్చి ఇచ్చిన వాటికంటే మరేదియును నా వద్ద లేదు. కావున నేను అందులో నుండి సద్కా ఇవ్వవచ్చునా?. హుజూర్ (స) ఇలా తెలిపారు. సద్కా ఇవ్వండి. దాచిపెట్టుకొని తినకండి. అలా చేసినచో మీకు వచ్చేది కూడ దాచిపెట్టబడుతుంది. **(బుఖారి, కితాబుల్ హిబా)**

**ఎంతో భయంకరమైన, క్రూరమైన ఎడారి ప్రాంతంలో కేవలం అల్లాహ్ నామము ఉచ్చరించబడుటకు, మసకబారిన వైభవాన్ని మరల భూమండలంపై సుస్థిర పర్చుటకు మాత్రమే హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం తన కుమారుడిని మరియు ఆ కుమారుడి తల్లిని వదిలివేశాడు.**

**(గత సంచికత తరువాత)**

నేటి నుండి 4వేల సంవత్సరాల పూర్వం హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం ప్రదర్శించిన నిజమైన స్వచ్ఛతతో కూడిన ఘటనను కూడ ఈ హజ్ యాత్ర గుర్తు చేస్తుంది. ఆ ఘటన ఫలితాలను నేటి వరకు కూడ ప్రపంచీకులు తిలకిస్తూనే ఉన్నారు. మరియు వారి పుణ్యభూమిలో నేటి నుండి 4వేల సంవత్సరాల పూర్వం ఒక విగ్రహారాధకుడి ఇంటిలో ఒక కుమారుడు జన్మించాడు. ...... రాత్రింభవళ్ళు దేవునికి సాటి కల్పించునట్టి మరియు విగ్రహాలను పూజించునట్టి ప్రజల మధ్య ఆ బాలుడి పెంపకం కొనసాగింది. కాని ఆ బాలుడు తేజోవంతమైన నిండు హృదయంతో జన్మించాడు. ఆ బాలుడు బాల్యం నుండే విగ్రహారాధనను చిన్నచూపు చూసేవాడు. ప్రపంచీకులు హద్దుదాటి తప్పుడు దారిలో నడవడంను, మార్గభ్రష్టత్వపు తూఫాన్‌లో చిక్కుకపోవడాన్ని చూసిన అల్లాహ్ తాలా మానవ జాతిలో నుండే ఒకరిని తన ప్రియమైన దానుడిగా నిలబెట్టాలని అనుకున్నాడు. ఫలితముగా అతని అన్వేషితమైన దృష్టి విగ్రహాలు తయారు చేసే గ్రామంలో ఉన్నటు వంటి ఇబ్రాహీంపై పడింది. ....... అతనిని తన అనుగ్రహంతో సత్కరించాడు. ఆపై అతనితో ఇలా అన్నాడు. ఓ ఇబ్రాహీం! వెళ్ళుము. నీ కుమారుడిని బలి ఇవ్వుము. తద్వారా నా ప్రత్యేక సంరక్షణలో మరియు పరిరక్షణలో ప్రజల నుండి వేరుగా ఒక నూతన సమాజం ఏర్పాటు చేయబడును. అది నిష్టాపరత మరియు ధార్మికతతో కూడిన సమాజం. ఒక చెలిమను ఎగిసిపడునట్లు చేయుదును. ఆ చెలిమ పవిత్రమైనదై, పరిశుభ్రతగలదై ఉండును. అందుకు ఇబ్రాహీం అలైహిస్సలాం "చాలా మంచి నిర్ణయం. నేను అందుకు సిద్ధముగా ఉన్నాను " అని అన్నాడు. ఆ తరువాత వారు తనకు వృద్ధాప్యంలో జన్మించిన ఆ కుమారుడిని తీసుకవచ్చి నిర్మానుష్య, ఆవాసరహిత ఎడారి ప్రాంతంలో వదిలి వేశాడు. ఈ ఘటనను గూర్చియే పవిత్ర ఖుర్ఆన్ ఇలా పేర్కొన్నది. ఆ ప్రాంతంలో ఎలాంటి తినుబంధార సామాగ్రియే లేకుండెను. ఎంతో భయంకరమైన, క్రూరమైన ఎడారి ప్రాంతంలో కేవలం అల్లాహ్ నామము ఉచ్చరించబడుటకు, **(9వ పేజిలో)**

**ఈ సంచికలో ఈ అంశాలు న్నాయి...**


**(1) జువా ప్రసంగం 01 మార్చి 2024........పేజి 2లో.**

**(2) జల్సా సాలాన జర్మని 2019 నాటి ముగింపు సమావేశం........పేజి 9లో.**



జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం క్షతగాత్రులను మరియు అమరవీరులను ఒకేచోటుకు చేర్పించారు. క్షతగాత్రులకు చికిత్స అందించి అమరవీరులకు అంత్యక్రియలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఆ సమయంలో, మక్కాలోని క్రూరమైన అవిశ్వాసులు కొంతమంది అమరవీరుల శరీరాలను ఛిద్రం చేశారని ప్రవక్త (స)కు తెలిసింది. ఛిద్రం చేయబడిన వారిలో హుజూర్ (స) పిన్నాన్న హమ్జా రజి కూడ ఉన్నారు.

ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహివ సల్లం ఉహుద్ యుద్ధం నుండి తిరిగి వచ్చినప్పుడు, అన్సార్ల భార్యలు తమ భర్తల గురించి ఏడుస్తూ విలపిస్తున్నారని విన్నారు. ప్రవక్త (స) ఇలా అన్నారు, "ఏమిటి? హంజా కోసం ఏడవడానికి ఎవరూ లేరా?" ఈ విషయం అన్సార్ల స్త్రీలకు తెలియగానే, హజ్రత్ హంజా రజి అమరవీరుడిని గురించి వారు విలపిస్తూ విలపిస్తూ గుమిగూడారు.

"ఉహుద్ అమరవీరులలో ఒక గౌరవప్రదమైన వ్యక్తి ముస్ అబ్ బిన్ ఉమైర్ రజి ఉన్నారు. అతను ఇస్లాం మత ప్రచారకుడిగా మదీనాకు వచ్చిన మొదటి ముహాజిర్. మూర్ఖత్వపు కాలంలో, మక్కా యువకులలో, ముస్అబ్ రజి చాలా చక్కని దుస్తులు ధరించి, సొగసైన వ్యక్తిగా పరిగణించబడ్డాడు మరియు చాలా సౌకర్యంగా మరియు విలాసవంతంగా జీవించాడు. ఇస్లాం స్వీకరించిన తర్వాత అతని పరిస్థితి పూర్తిగా మారిపోయింది.

హజ్రత్ అబూ సయీద్ అల్-ఖుద్రీ రజి తల్లి హజ్రత్ ఉమ్మ్ సలీత్ రజి కూడా చాలా దూరం నుండి చిన్న నీటి సంచులను నింపి తీసుకొని వచ్చేవారు. యుద్ధభూమికి అవతలి వైపు ఉన్న గాయపడిన మరియు దాహంతో ఉన్నవారికి నీటిని అందజేస్తుండేవారు. హజ్రత్ ఉమ్మే అతియా రజి కూడా అదే సేవను అందించారు, అయితే వాస్తవానికి మరికొందరు ముస్లిం మహిళలు తమ చేతుల్లో ఈటెలు మరియు కత్తులు తీసుకొని పురుషుల పక్కపక్కనే శత్రువులతో పోరాడిన వారు కూడ ఉన్నారు.

యుద్ధం తీవ్రతరం అయినప్పుడు, కొంతమంది ముస్లిం మహిళలు సైన్యంనకు సహాయం అందించేందుకు సన్నాహాలు ప్రారంభించారని ఒక రచయిత రాశారు. ఈ స్త్రీలలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారికి పాలు త్రాపించిన తల్లి హజ్రత్ ఉమ్మే ఐమన్ రజి కూడ ఉన్నారు.

ఉహుద్ యుద్ధంలో, హజ్రత్ ఉమ్మే ఉమ్మార రజి అనగా నుసైబా రజియల్లాహు అన్హా భర్త అయిన హజ్రత్ జైద్ బిన్ అసిమ్ రజి మరియు ఆమె ఇద్దరు కుమారులు ఖుబైబ్ మరియు అబ్దుల్లా యుద్ధంలో పాల్గొన్నారు. ఈ సంఘటన ఇంతకు ముందు కూడా ప్రస్తావించాను. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారందరికీ సంబంధించి, "అల్లాహ్ మీ ఇంటిపై తన దయను ప్రసాదించుగాకా!" లేదా మరొక కథనం ప్రకారం, "అల్లాహ్ మీ ఇంటిపై తన ఆశీర్వాదాలను ప్రసాదించుగాకా!" అని దుఆ చేశారు.

జుమా నమాజ్ తర్వాత, కొంతమంది మృతుల జనాజ నమాజ్‌లను చదివిస్తాను. మొదటి ప్రస్తావన గౌరవనీయమైన ఘస్సాన్ ఖలీద్-ఉల్-నకీబ్ సాహిబ్ గారిది. తదుపరి ప్రస్తావన ప్రియమైన జలీస్ అహ్మద్ మరబ్బి సిల్‌సిలా గారి భార్య నౌషాబా ముబారక్ గారిది. తదుపరి ప్రస్తావన రబ్వాకు చెందిన దివంగత అబ్దుల్ హమీద్ ఖాన్ సాహిబ్ భార్య రజియా సుల్తానా సాహిబా గారిది. తదుపరి ప్రస్తావన లాహోర్‌కు చెందిన డాక్టర్ ముహమ్మద్ సలీమ్ సాహిబ్ భార్య బుష్రా బేగం సాహిబా గారిది. తదుపరి ప్రస్తావన నార్వేకు చెందిన గౌరవనీయమైన రషీద్ అహ్మద్ చౌదరి సాహిబ్ గారిది. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్.

**"సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 01 మార్చి 2024 (01 అమాన్ 1403) మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్ టెలిఫోర్డ్, యు.కే లో ప్రసంగించిన జుమా ప్రసంగం"**

ఈ జుమా ప్రసంగంను అల్ ఫజల్ ఇంటర్నేషనల్ లండన్ సౌజన్యంతో బదర్ ప్రచురిస్తుంది.

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

ఉహుద్ యుద్ధానికి సంబంధించిన సంఘటనలను గూర్చి, హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి ఇలా పేర్కొన్నారు: " రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం క్షతగాత్రులను మరియు అమరవీరులను ఒకేచోటుకు చేర్పించారు. క్షతగాత్రులకు చికిత్స అందించి అమరవీరులకు అంత్యక్రియలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఆ సమయంలో, మక్కాలోని క్రూరమైన అవిశ్వాసులు కొంతమంది అమరవీరుల శరీరాలను ఛిద్రం చేశారని ప్రవక్త (స)కు తెలిసింది. ఛిద్రం చేయబడిన వారిలో హుజూర్ (స) పిన్నాన్న హమ్జా రజి కూడ ఉన్నారు. ప్రవక్త (స) ఆ దృశ్యాన్ని చూసినప్పుడు విచారం వ్యక్తం చేశారు మరియు 'అవిశ్వాసులు తమ చర్చల ద్వారా తమపై ప్రతీకార చర్యను చట్టబద్ధం చేసుకున్నారు, నిజానికి ఇలా చేయడాన్ని మేము చట్టవిరుద్ధమని భావించాము' అని తెలిపారు. కానీ అల్లాహ్ తాలా నుండి అందిన దైవవాణిలో అవిశ్వాసులు ఏమి చేయదలచుకున్నారో చేయనివ్వుము. నీవు మాత్రం ఎల్లప్పుడూ దయ మరియు న్యాయం యొక్క కవచాన్ని గట్టిగా పట్టుకొనుము అని ఆదేశించాడు. **(దీబచా తఫ్సీరుల్-ఖురాన్, అన్వర్-ఉల్-ఉలమ్, వాల్యూం. 20, పేజీలు. 254-255)** ఇది ఇస్లాం బోధ.

హజ్రత్ హంజా రజి యొక్క ఖననం మరియు అంత్యక్రియలకు సంబంధించి ఇలా పేర్కొనబడింది. హజ్రత్ హంజా రజిను ఒకే గుడ్డలో చుట్టినట్లు సమాధి చేశారు. ఈ విషయాన్ని గతంలో కూడా క్లుప్తంగా ప్రస్తావించాను. నిజానికి, నేను చాలా వివరంగా ప్రస్తావించాను. కానీ కొన్ని వివరాలు ప్రస్తావనలోకి రాలేదు. హజ్రత్ హంజా రజి యొక్క తల కప్పబడినప్పుడు, అతని రెండు పాదాలు బయటికి కనిపించేవి. మరియు వస్త్రాన్ని అతని పాదాల వైపుకు లాగినప్పుడు, అతని ముఖం కనిపించేది. అందుకు ప్రవక్త (స) అతని ముఖాన్ని కప్పి ఉంచమని మరియు అతని పాదాలపై హర్మల్ లేదా ఇజ్‌ఖార్ గడ్డిని ఉంచమని ఆదేశించారు. హజ్రత్ హంజా రజి మరియు హజ్రత్ హంజా రజి మేనల్లుడు హజ్రత్ అబ్దుల్లా బిన్ హజష్ రజిలు ఒకే సమాధిలో ఖననం చేయబడ్డారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముందుగా హజ్రత్ హంజా రజి గారి జనాజనమాజ్‌ను చదివించారు. ఇదిఅత్తబ్ఖాతుల్ కుబ్రాకు చెందిన కథనం. **(అత్తబ్ఖాతుల్ కుబ్రా, సంపుటి 3, పేజి 6-7, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990) (మస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 7, పేజి 72, హదీస్ 21387, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1998)**

ఈ అమరవీరుల అంత్యక్రియల ప్రార్థనలు చేయబడ్డాయా? లేదా? అనే చర్చను నేను ఇంతకుముందు జుమా ప్రసంగంలో ప్రస్తావించాను.

ముస్లింలు మరణించిన వారిపై అరవడం మరియు కేకలు వేయడాన్ని హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎంతో తెలివైన పద్ధతిలో నిషేధించారు.

ఒక కథనంలో, హజ్రత్ అబ్దుల్లా బిన్ ఉమర్ రజి ఇలా ఉల్లేఖించారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహివ సల్లం ఉహుద్ యుద్ధం నుండి తిరిగి వచ్చినప్పుడు, అన్సార్ల భార్యలు తమ భర్తల గురించి ఏడుస్తూ విలపిస్తున్నారని విన్నారు. ప్రవక్త (స) ఇలా అన్నారు, "ఏమిటి? హంజా కోసం ఏడవడానికి ఎవరూ లేరా?" ఈ విషయం అన్సార్ల స్త్రీలకు తెలియగానే, హజ్రత్ హంజా రజి అమరవీరుడిని గురించి వారు విలపిస్తూ విలపిస్తూ గుమిగూడారు. తరువాత, హుజూర్ (స) కొంత విశ్రాంతి తీసుకోవడానికి వెళ్ళారు. హుజూర్ (స) బహుశా మసీదులో వారికి చాలా దూరంలో ఉన్నారు. హుజూర్ (స) మేల్కొన్నప్పుడు, మహిళలు అప్పటికీ అదే పద్ధతిలో విలపిస్తున్నారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: "వారు ఈ రోజంత హంజా గురించి ఏడుస్తూ ఉంటారా? వారు ఆగలేదా? వారిని తిరిగి వెళ్ళమని చెప్పు!" ఆ తరువాత హుజూర్ (స) వారి ఇళ్లకు వారిని తిరిగి వెళ్ళాలని మరియు ఈ రోజు తర్వాత ఎవరి మరణం గురించి విలపించవద్దని లేదా ఏడవవద్దని వారికి సూచించారు. **(ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 2, హదీస్ 5563 , ప్రచురణ అలముల్ కుతుబ్ బెహ్రూత్ 1998)**

ఈ పద్ధతిలో, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చనిపోయిన వారి గురించి ఏడ్వడాన్ని నిషేధించారు మరియు చనిపోయిన వారిపై ఈ విధంగా ఏడ్పులు మరియు పెడబెబ్బలు పెట్టకుండా ఆదేశించారు. ఎంతో వివేకంతో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అన్సార్ల భార్యల మనోభావాల పట్ల చాలా శ్రద్ధ వహించారు. తమ భర్తలు మరియు సోదరులను కోల్పోయిన దుఃఖం నుండి వారిని నిరోధించడానికి బదులుగా, హుజూర్ (స) హజ్రత్ హంజా రజిను గూర్చి అతని కోసం ఏడ్చేవారు ఎవరూ లేరా? అని ప్రశ్నించారు. హజ్రత్ హంజా రజి బలిదానం తర్వాత వారి శవం ఛిద్రమై ఉండటాన్ని చూసి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చాలా బాధపడ్డారు. కాని అన్సార్ల స్త్రీలు ఏడ్వడం ఆపడం లేదని చూసినప్పుడు, ఈ ఆచారాన్ని అంతం చేయడానికి – ఇది ఒక వారి పురాతన ఆచారం – కావున ఈ ఆచారాన్ని అంతం చేయడానికి తమ ఆదర్శాన్ని ప్రదర్శించారు. మరియు ఓపికగా ఉండమని వారికి సూచించారు. ఇది చాలా ప్రభావవంతమైన సూచన.

హజ్రత్ హంజా రజిను కోల్పోయిన దుఃఖం హుజూర్ (స)కు చివరి వరకు ఉన్నది. ఈ విషయాన్ని హుజూర్ (స) ఎల్లప్పుడు ప్రస్తావిస్తూ ఉండేవారు.

హజ్రత్ కఅబ్ బిన్ మాలిక్ రజి హజ్రత్ హంజా రజి బలిదానంపై తన కవిత్వంలో ఇలా అన్నాడు. "హంజా మరణం తర్వాత నా కళ్ళు కన్నీళ్లు కార్చాయి. హంజా మరణంపై వారికి విలపించే హక్కు కూడ ఉన్నది. అయితే దేవుని సింహాన్ని కోల్పోయినందుకు కేకలు వేయడం, ఏడ్వడం మరియు విలపించడం వల్ల ఏమి ప్రయోజనం ఉంటుంది? ఆ దేవుని సింహం హంజా, మరియు అతను అమరుడైన ఉదయం, ఈ అమరవీరుడు నిజంగా పరాక్రమవంతుడని ప్రపంచం మాట్లాడింది. **(ఉసదుల్ ఘాబా, సంపుటి 2, పుట 69, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2003)**

హజ్రత్ ముస్అబ్ రజి సమాధికి సంబంధించి ఇలా గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహివ సల్లం హజ్రత్ ముస్అబ్ రజి మృతదేహం వద్దకు చేరుకొని చూడగా, వారు రజి ముఖం మీద పడుకున్నారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి ప్రక్కన నిలబడి ఈ సూక్తిని పఠించారు: **మినల్ మూమినీన రిజాలున్ సదఖూ మా ఆహదూ ల్లాహ అలైహి ఫమిన్‌హుం మ్మన్ ఖజా నహబహూ వ మిన్ హుం మ్మన్ యన్‌తజిరు వమా బద్దలూ తబ్‌దీలన్ (అహజాబ్:24)** విశ్వాసులలో వారు దేవునితో చేసిన ఒడంబడికను నిజం చేసి చూపిన వ్యక్తులు ఉన్నారు మరియు వారిలో తమ వాగ్దానాన్ని నెరవేర్చినవారు కూడ ఉన్నారు. మరికొందరు నెరవేర్చుటకు సిద్ధముగా ఉన్నవారు కూడ ఉన్నారు. మరియు వారు తమ విధానంలో ఎలాంటి మార్పును చేసుకోలేదు. ఆ తరువాత దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. **ఇన్నరసూల ల్లాహి యష్‌హదు అన్నకుము షుహదాఉ ఇందల్లాహి యౌమల్ ఖియామతి** అనగా వాస్తవానికి, పునరుత్థాన దినాన కూడ మీరు దేవుని ముందు అమరులే అని దేవుని ప్రవక్త సాక్ష్యమిస్తున్నారు. ఆ తరువాత సహచరులను ఉద్దేశించి ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం ఇలా అన్నారు: "అతన్ని సందర్శించండి మరియు అతనిపై సలాంలు పంపండి. నా ప్రాణం ఎవరి చేతిలో ఉందో అతనిపై ప్రమాణం! తీర్పు రోజు వరకు అతనిపై సలాంలు పంపేవారికి అతను కూడ ప్రతిసలాంలు పంపిస్తాడు." హజ్రత్ ముస్అబ్ రజి సోదరులు హజ్రత్ అబూ రూమ్ బిన్ ఉమైర్ రజి, హజ్రత్ సువైబిత్ బిన్ సఅద్ రజి మరియు హజ్రత్ ఆమీర్ బిన్ రబియా రజిలు హజ్రత్ ముస్అబ్ రజి మృతదేహాన్ని సమాధిలోకి దించారు. **(అత్తబ్ఖాతుల్ కుబ్రా, సంపుటి 3, పేజి 89-90, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990)**

హజ్రత్ మీర్జా బషీర్ అహ్మద్ రజి ఇలా పేర్కొన్నారు: "ఉహుద్ అమరవీరులలో ఒక గౌరవప్రదమైన వ్యక్తి ముస్ అబ్ బిన్ ఉమైర్ రజి ఉన్నారు. అతను ఇస్లాం మత ప్రచారకుడిగా మదీనాకు వచ్చిన మొదటి ముహాజిర్. మూర్ఖత్వపు కాలంలో, మక్కా యువకులలో, ముస్అబ్ రజి చాలా చక్కని దుస్తులు ధరించి, సొగసైన వ్యక్తిగా పరిగణించబడ్డాడు మరియు చాలా సౌకర్యంగా మరియు విలాసవంతంగా జీవించాడు. ఇస్లాం స్వీకరించిన తర్వాత అతని పరిస్థితి పూర్తిగా మారిపోయింది. నిజానికి, ఒక సందర్భంలో, దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహివ సల్లం) ఆయనను అనేక అతుకులతో కుట్టబడిన వస్త్రాన్ని ధరించినట్లు చూశారని ఒక కథనంలో ఉంది. ఆ సమయంలో, ప్రవక్త (స) వారి రజి పూర్వ జీవితాన్ని గుర్తుకు తెచ్చుకున్నారు. ఫలితముగా హుజూర్ (స) కళ్ళు కన్నీళ్లతో నిండాయి." కన్నీళ్ళు వచ్చాయి. "ఉహుద్‌లో ముస్అబ్ రజి అమరవీరుడు అయినప్పుడు, అతని శరీరాన్ని పూర్తిగా కప్పి ఉంచేంత వస్త్రము కూడా అతని వద్ద లేకుండెను. అతని పాదాలు కప్పబడి ఉంటే, అతని తల బయటికి కనిపించేది. అతని తల కప్పబడి ఉంటే, అతని పాదాలు బయటికి కనిపించేవి. కావున ప్రవక్త (స) యొక్క సూచన ప్రకారం, అతని తలపై గుడ్డ కప్పబడి, అతని పాదాలను గడ్డితో కప్పబడి సమాధి చేశారు. **(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స), రచయిత హజ్రత్ మీర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పేజి 501)**

ఉహుద్ రోజున యుద్ధం ముగిసిన తరువాత, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక దుఆ చేశారు. దీనికి సంబంధించి హజ్రత్ రిఫాహ్ బిన్ రాఫీఅ జురాకి రజి ఇలా ఉల్లేఖించారు. "సహచరులను సమాధి చేసిన తరువాత ప్రవక్త (స) తమ గుర్రం ఎక్కారు మరియు ముస్లింలు హుజూర్ (స) చుట్టూ ఉన్నారు. వారిలో ఎక్కువ మంది గాయపడ్డారు మరియు గాయపడిన వారిలో ఎక్కువ మంది బను సలామా మరియు బను అబ్దుల్-అష్'ల్ తెగలకు చెందినవారు. ప్రవక్త (స)తో పాటు 14 మంది మహిళలు కూడా ఉన్నారు. ఉహద్ ప్రాంతం ను దాటి వచ్చిన తరువాత హుజూర్ (స) ఇలా అన్నారు. 'నేను అల్లాహ్ తాలా యొక్క సంకీర్తనలను కొనియాడదలిచాను కావున మీరందరు వరుసలలో నిలబడండి. అందుకు హుజూర్ (స) వెనకాల పురుషులు వరుసలలో నిలబడగా, వారి వెనకాల స్త్రీలు వరుసలో నిలబడ్డారు. ఆ తరువాత హుజూర్ (స) ఈ విధముగా దుఆ చేశారు.

- اَللّٰهُمَّ لَكَ الْحَمْدُ كُلُّهُ، اَللّٰهُمَّ لَا قَابِضَ لِمَا بَسَطْتَ، وَلَا بَاسِطَ لِمَا قَبَضْتَ، وَلَا هَادِيَ لِمَنْ أَضْلَلْتَ، وَلَا مُضِلَّ لِمَنْ هَدَيْتَ، وَلَا مُعْطِيَ لِمَا مَنَعْتَ وَلَا مَانِعَ لِمَا أَعْطَيْتَ، وَلَا مُقَرِّبَ لِمَا بَاعَدْتَ وَلَا مُبْعِدَ لِمَا قَرَّبْتَ، اَللّٰهُمَّ ابْسُطْ عَلَيْنَا مِنْ بَرَكَاتِكَ وَرَحْمَتِكَ وَفَضْلِكَ وَرِزْقِكَ. اَللّٰهُمَّ إِنَّا نَسْأَلُكَ النَّعِيْمَ الْمُقِيْمَ الَّذِي لَا يَحُوْلُ وَلَا يَزُوْلُ، اَللّٰهُمَّ إِنَّا نَسْأَلُكَ النَّعِيْمَ يَوْمَ الْعَيْلَةِ۔ اَللّٰهُمَّ إِنَّا نَسْأَلُكَ الْأَمْنَ يَوْمَ الْخَوْفِ. [وَالْغِنٰى يَوْمَ الْفَاقَةِ] اَللّٰهُمَّ إِنِّي عَائِذٌ بِكَ مِنْ شَرِّ مَا أَعْطَيْتَنَا وَمِنْ شَرِّ مَا مَنَعْتَنَا. اَللّٰهُمَّ حَبِّبْ إِلَيْنَا الْإِيْمَانَ وَزَيِّنْهُ فِي قُلُوْبِنَا، وَكَرِّهْ إِلَيْنَا الْكُفْرَ وَالْفُسُوْقَ وَالْعِصْيَانَ وَاجْعَلْنَا مِنَ الرَّاشِدِيْنَ، اَللّٰهُمَّ تَوَفَّنَا مُسْلِمِيْنَ وَأَحْيِنَا مُسْلِمِيْنَ، وَأَلْحِقْنَا بِالصَّالِحِيْنَ غَيْرَ خَزَايَا وَلَا مَفْتُوْنِيْنَ، اَللّٰهُمَّ قَاتِلِ الْكَفَرَةَ الَّذِيْنَ يُكَذِّبُوْنَ رُسُلَكَ وَيَصُدُّوْنَ عَنْ سَبِيْلِكَ، وَاجْعَلْ عَلَيْهِمْ رِجْزَكَ وَعَذَابَكَ، اَللّٰهُمَّ قَاتِلِ الْكَفَرَةَ الَّذِيْنَ أُوْتُوا الْكِتَابَ، إِلٰهَ الْحَقِّ۔ [آمين]۔

"ఓ అల్లాహ్, అన్ని ప్రశంసలు నీకే చెందుతాయి. ఓ అల్లాహ్, నువ్వు ఇచ్చేదాన్ని ఎవ్వరూ ఆపలేరు లేదా నీవు ఆపేదాన్ని ఎవరు ఇవ్వలేరు. నీవు దారితప్పించిన వారిని ఎవ్వరూ మార్గనిర్దేశం చేయలేరు లేదా నీవు మార్గనిర్దేశం చేసే వారిని ఎవరు దారి తప్పించలేరు. నీవు అడ్డుకున్న దానిని ఎవరూ ఇవ్వలేరు, లేదా నీవు అనుగ్రహించే దానిని ఎవరు అడ్డుకోలేరు. నీవు దూరంగా ఉంచినదానిని ఎవ్వరూ దగ్గరికి తీసుకురాలేరు లేదా మీరు దగ్గరకు తెచ్చే దానిని ఎవరు దూరంగా చేయలేరు. ఓ అల్లాహ్, మీ ఆశీర్వాదాలు, దయ, అనుగ్రహం మరియు సదుపాయాలను మాకు పుష్కలంగా ప్రసాదించు! ఓ అల్లాహ్, మార్చబడని లేదా తొలగించబడని శాశ్వతమైన దీవెనల కోసం మేము నిన్ను అడుగుతున్నాము. ఓ అల్లాహ్, పేదరికం రోజున శుభములు, భయాందోళనల రోజున భద్రత మరియు నిరుపేద రోజున సంతృప్తి కోసం మేము నిన్ను అడుగుతున్నాము. ఓ అల్లాహ్, నీవు

మాకు ఇచ్చే చెడు నుండి మరియు మీరు మా నుండి నిషేధించే చెడు నుండి నేను నీతో శరణు వేడుకుంటున్నాను. ఓ అల్లాహ్, విశ్వాసాన్ని మాకు ప్రియమైనదిగా చేయుము మరియు మా హృదయాలను దానితో అలంకరించుము. అవిశ్వాసం, వంచన మరియు తిరుగుబాటు నుండి మమ్మల్ని విముఖంగా ఉండేలా చేయుము. మరియు సరైన మార్గదర్శకులలో మమ్మల్ని చేర్చుము. ఓ అల్లాహ్, మమ్మల్ని ముస్లింలుగా చనిపోయేలా చూడుము. మమ్మల్ని ముస్లింలుగానే జీవించు భాగ్యమును ప్రసాదించుము. మరియు మేము అవమానించబడని లేదా విచారణలో పడని స్థితిలో ఉండేలా మరియు నీతిమంతులతో కలిసి ఉండేలా చూడుము. ఓ అల్లాహ్, నీ ప్రవక్తలను తిరస్కరించే అవిశ్వాసులను నాశనం చేయుము. మరియు ప్రజలను నీ మార్గం నుండి ఆపే వారిని శిక్షించుము. వారిపై నీ ఆగ్రహంను కురిపించుము. ఓ అల్లాహ్, ఓ సత్యప్రభూ, గ్రంథం అనుగ్రహించబడిన ప్రజలలోని అవిశ్వాసులను నాశనం చేయుము. **(సబీలుల్ హుదా వ రిషాద్, సంపుటి 4, పేజి 227, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1993)** ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అందరినీ ఒకచోట చేర్చి చేసిన దుఆ ఇది.

ఉహుద్ యుద్ధంలో కూడా స్త్రీ సహచరుల పాత్ర గురించి నేను ఇంతకు ముందు ప్రస్తావించాను. నేను మరికొన్ని వివరాలను ప్రస్తావిస్తాను. ఉహుద్ యుద్ధంలో, పురుషులు తమ వీరత్వాన్ని ప్రదర్శించి చరిత్రలో నిలిచిపోయినట్లుగానే మహిళలు కూడా వారితో పాటు ముస్లిం సైన్యానికి సహాయం చేయడంలో కీలక పాత్ర పోషించారు. ఉహద్ యుద్ధంలో హజ్రత్ ఉమ్మే సలమా రజి పాల్గొన్నట్లు ఒక కథనంలో నమోదు చేయబడింది.

ఈ విధంగా, హజ్రత్ ముత్తలిబ్ బిన్ అబ్దుల్లా బిన్ హంతబ్ రజి ఉల్లేఖన ప్రకారం, దైవప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం ఉహద్ కోసం బయలుదేరిన రోజు, దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన ప్రయాణంలో మదీనా సమీపంలోని షేఖైన్ అనే ప్రదేశంలో ఆగి, రాత్రి అక్కడే బస చేశారు. ఇక్కడ, హజ్రత్ ఉమ్మే సలమా రజి ఒక చిన్న కాల్చిన మాంసాన్ని తీసుకువచ్చారు, దానిని పవిత్ర ప్రవక్త తిన్నారు. ఇంకా, ఆమె ప్రవక్త (స) కోసం నబిద్ (తీపి పానీయం) తెచ్చింది. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం దానిని సేవించారు. **(అత్తభ్ఖాతుల్ కుబ్రా, సంపుటి 3, పేజి 67, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990)** కథకుడు ఇలా అన్నాడు, "ఇది హరీరాను పోలి ఉంటుందని నేను భావిస్తున్నాను."

హజ్రత్ అనస్ రజి ఇలా వివరించారు: "ఉహుద్ రోజున, నేను హజ్రత్ ఆయిషా సిద్ధిఖా రజి మరియు నా తల్లి ఉమ్మే సులైమా రజిను చూశాను. వాళ్లు నీళ్ల సంచిలో నీళ్లు నింపి తీసుకొచ్చి దాహంతో ఉన్నవాళ్లకు నీళ్లు అందించేవారు. " బుఖారీలోని ఒక కథనం ప్రకారం. హజ్రత్ అనస్ రజి ఇలా పేర్కొన్నాడు, "ఉహుద్ రోజున, ముసల్మానులు ఓటమిని చవిచూశారు. ఆ సమయంలో ప్రవక్త (స) (యుద్ధభూమిలో) నుండి కొందరు దూరం అయ్యారు" – అంటే వారు దూరంగా నెట్టబడ్డారు. అప్పుడు కథకుడు ఇలా అన్నాడు: "నేను హజ్రత్ ఆయిషా బిన్త్ అబూ బకర్ రజి మరియు హజ్రత్ ఉమ్మే సులైమా రజిలను చూశాను, వారు తమ దుస్తువులను గట్టిగా కట్టుకున్నారు, నేను వారి మడమలను చూడగలిగాను. వారిద్దరూ వేగంగా నీటి సంచులను మోస్తున్నారు. మరొక కథనం ఇలా ఉంది, "వాళ్ళిద్దరూ నీళ్ళను వీపుపై మోసుకుని తీసుకువచ్చారు. ఆపై వారు ప్రజలు త్రాగడానికి నీరు ఇస్తున్నారు – ఆ తరువాత వారిద్దరూ తిరిగి, మళ్ళీ నింపి తీసుకువస్తున్నారు. మరియు ముసల్మానులకు త్రాగడానికి ఇస్తున్నారు. " **(సహీబుఖారీ, కితాబ్ అల్–జిహాద్ ..........హదీస్ 2880)**

హజ్రత్ అబూ సయీద్ అల్–ఖుద్రీ రజి తల్లి హజ్రత్ ఉమ్మ్ సలీత్ రజి కూడా చాలా దూరం నుండి చిన్న నీటి సంచులను నింపి తీసుకొని వచ్చేవారు. యుద్ధభూమికి అవతలి వైపు ఉన్న గాయపడిన మరియు దాహంతో ఉన్నవారికి నీటిని అందజేస్తుండేవారు. హజ్రత్ ఉమ్మే అతియా రజి కూడా అదే సేవను అందించారు, అయితే వాస్తవానికి మరికొందరు ముస్లిం మహిళలు తమ చేతుల్లో ఈటెలు మరియు కత్తులు తీసుకొని పురుషుల పక్కపక్కనే శత్రువులతో పోరాడిన వారు కూడ ఉన్నారు. వారిలో ఒకరు హజ్రత్ ఉమ్మ్ ఉమ్మరా రజి, నేను గత ఉపన్యాసాలలో వీరిని గూర్చి పేర్కొన్నాను. ఇబ్న్ కమియా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంపై దాడి చేయడాన్ని చూసినప్పుడు, ఈ అనుభవజ్ఞుడైన అరబ్ సైనికుడితో ఎటువంటి భయం లేకుండా పోరాడటానికి ఆమె నిలబడ్డాడు మరియు అతనిపై అనేకసార్లు దాడి చేసిన తర్వాత, ఆమె అతనిని బలవంతంగా వెనుదిరుగునట్లు చేసింది. **(ఘజ్వాత్ వా సరయా, అల్లామా ముహమ్మద్ అజర్ ఫరీద్ షా, ఫరీదియా పబ్లిషర్స్ సాహివాల్, 2018, పేజీ. 198)**

ఇబ్న్ అబీ షైయిబా మరియు ఇమామ్ అహ్మద్ బిన్ హంబల్ హజ్రత్ అబ్దుల్లా బిన్ మసూద్ రజి ను ఆధారం చేసుకొని ఇలా తెలిపారు. ఉహద్ రోజున స్త్రీలు పురుషుల వెనుక నిలబడి గాయపడిన అవిశ్వాసులను చంపేసేవారు. వివరించారు. **(సబీలుల్ హుదా వ రిషాద్, సంపుటి 4, పేజి 203, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1993)**

కొంతమంది స్త్రీ సహచరులు యుద్ధం తర్వాత ఉహుద్ రంగంలోకి వచ్చారు.

ఈ క్రమంలోనే ఇలా గలదు. అవిశ్వాసులు వెళ్ళిపోయినప్పుడు స్త్రీలు మగ సహచరుల వద్దకు చేరుకున్నారు. వారిలో పవిత్ర ప్రవక్త కుమార్తె హజ్రత్ ఫాతిమా రజి కూడా ఉన్నారు. వారు రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను కలుసుకున్నప్పుడు, హుజూర్ (స)ను గట్టిగా కౌగిలించుకుంది మరియు హుజూర్ (స) గాయాలను శుభ్రం చేయడం ప్రారంభించింది. హజ్రత్ అలీ రజి తన కవచం ద్వారా నీరు తీసుకవచ్చి గాయాలను కడిగేవారు. అయినా కూడ చాలా రక్తం కారుతుండేది. హజ్రత్ ఫాతిమా రజి చాపకు చెందిన కొన్ని రెల్లును కాల్చి బూడిద చేసారు, ఆ బూడిదను వారు గాయాలపై వేసినారు. ఫలితముగా ఆ బూడిద గాయంతో కలిసిపోయి రక్తం ప్రవహించడం ఆగిపోయింది. **(సబీలుల్ హుదా వ రిషాద్, సంపుటి 4, పేజి 209–210 ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1993)**

ఉహుద్ యుద్ధం గురించి తెలుసుకోవడానికి హజ్రత్ ఆయిషా రజి మదీనాలోని ఇతర మహిళలతో కలిసి తన ఇంటి నుండి బయలుదేరారు. ఆ సమయంలో, పరదాకు సంబంధించిన సూక్తులు ఇంకా అవతరించలేదు. హజ్రత్ ఆయిషా రజి హర్రా ప్రాంతానికి చేరుకున్నప్పుడు, ఆమె హజ్రత్ అబ్దుల్లా బిన్ అమర్ రజి సోదరి అయిన హింద్ బింత్ అమర్ రజిను కలుసుకుంది. హజ్రత్ హింద్ రజి తన ఒంటెను నడిపిస్తున్నారు. ఆ ఒంటెపై ఆమె భర్త హజ్రత్ అమర్ బిన్ జమూహ్ రజి, ఆమె కుమారుడు హజ్రత్ ఖల్లాద్ బిన్ అమర్ రజి మరియు ఆమె సోదరుడు హజ్రత్ అబ్దుల్లా బిన్ అమర్ రజిలు ఉన్నారు. ఆ ముగ్గురి మృతదేహాలు ఒకే ఒంటెపై ఉన్నాయి. హజ్రత్ ఆయిషా రజి యుద్దభూమిని గురించిన వార్తలను తెలుసుకోవడానికి ప్రయత్నిస్తూ హజ్రత్ ఆయిషా రజి ఆమెను ఇలా అడిగారు. "యుద్ధ మైదానంలో ఉన్నవారు ఎలా ఉన్నారు?, వారి పరిస్థితి ఏమిటి?" అందుకు హజ్రత్ హిందా రజి " రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం క్షేమంగా ఉన్నారు. హుజూర్ (స) క్షేమముగా ఉన్నచో మిగిలిన అన్ని కష్టాలు భరించడం సులభం" అని బదులిచ్చారు.

ఆ సమయంలో ఆమె తన భర్త, కొడుకు మరియు సోదరుడు అనే ముగ్గురు సన్నిహితుల మృతదేహాలను తీసుక వస్తుంది. కానీ అడిగినప్పుడు, ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉన్నంత వరకు అంతా బాగానే ఉంటుందని చెప్పింది. ఇప్పుడు నేను వారిని పాతిపెట్టడానికి వెళ్తున్నాను. ప్రవక్త (స) బాగానే ఉన్నంత కాలం మరే విషయం ముఖ్యమైనది కాదు. **(కితాబ్–ఉల్–మాఘాజీ, సంపుటి 1, పేజీలు. 232–233, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్)**

హజ్రత్ ఉమ్మే ఉమ్మరా రజి ఇలా వివరిస్తున్నారు, "ఉహుద్ యుద్ధం రోజున, ప్రజలు ఏమి చేస్తున్నారో చూడడానికి నేను బయలుదేరాను. నా దగ్గర ఒక చిన్న నీటి సంచి ఉంది, గాయపడిన వారికి నీళ్ళు ఇవ్వడానికి నా వెంట తీసుకెళ్లాను, ఈ క్రమంలో నేను ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకున్నాను. ఈ సమయంలో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సహచరుల మధ్య ఉన్నారు . ఆ సమయంలో ముస్లింలు ఆధిపత్య స్థితిలో ఉన్నారు. అకస్మాత్తుగా ముస్లింలు బలహీనులయ్యారు. నేను త్వరత్వరగా ప్రవక్త సన్నిధికి చేరుకుని అక్కడ నిలబడి యుద్ధం ప్రారంభించాను. ప్రవక్త (స) దగ్గరకు శత్రువులు రాకుండా నేను కత్తిని ఉపయోగించాను. దీనితో పాటు, నేను బాణాలు వేస్తున్నాను, నేను గాయపడ్డాను. **(సీరతుల్ హలబియ్య, సంపుటి 2, పేజి 313, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్)**

ఉహుద్ యుద్ధంలో పోరాడిన, ముస్లింలు అణచివేయబడిన సమయంలో, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను కాపాడుటకు బాణాలు వేసిన ధైర్యవంతురాలు హజ్రత్ ఉమ్మే ఉమ్మరా రజి అని, ఉమ్మే ఉమ్మారాఆ నుసైబా మజినియాహ్ రజి అని ఒక జీవిత చరిత్ర రచయితకారుడు రాశారు. **(ఘజ్వా–ఎ–ఉహుద్, ముహమ్మద్ బాషమీల్, పేజీ 171, నఫీస్ అకాడమి, కరాచి)**

నుసైబా మాజినియా అనగా హజ్రత్ ఉమ్మే ఉమ్మారా రజి కాకుండా మరొక మహిళ ఉహుద్ యుద్ధంలో పాల్గొన్నట్లుగా ఎలాంటి ప్రస్తావన లేదు.

నిజానికి, కొంతమంది చరిత్రకారులు విగ్రహారాధకులు యుద్ధభూమిని విడిచి వెళ్ళిపోయినప్పుడు గాయపడిన వారికి సహాయం చేయడం కోసం మరియు

నీరు అందించడంలో పాలుపంచు కోవడం కోసం కొంతమంది ముస్లిం మహిళలు మదీనా నుండి అక్కడికి చేరుకున్నారని పేర్కొన్నారు. ఈ మహిళల్లో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి సతీమణి హజ్రత్ ఆయిషా రజి మరియు హుజూర్ (స) కుమార్తె ఫాతిమాత్తు జహారా రజి కూడ ఉన్నారు. . సహీ-బుఖారీ యొక్క హదీసులో ఒక కథకుడు ఇలా పేర్కొన్నాడు: "హజ్రత్ ఆయిషా రజి మరియు హజ్రత్ ఉమ్మే సులైమా రజి ఇద్దరూ హడావిడిగా నీటి సంచులను తమ వీపుపై మోసుకెళ్లి ప్రజలకు నీరు పోయడం నేను చూశాను. వారు వాటిని నింపడానికి వెళ్లి, ఇతరులకు నీరు ఇవ్వడానికి తిరిగి వచ్చేవారు. **(ఘజ్వా-ఎ-ఉహుద్, ముహమ్మద్ బాషమీల్, పేజీ 175, నఫీస్ అకాడమి, కరాచి)**

యుద్ధం తీవ్రతరం అయినప్పుడు, కొంతమంది ముస్లిం మహిళలు సైన్యంనకు సహాయం అందించేందుకు సన్నాహాలు ప్రారంభించారని ఒక రచయిత రాశారు. ఈ స్త్రీలలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారికి పాలు త్రాపించిన తల్లి హజ్రత్ ఉమ్మే ఐమన్ రజి కూడ ఉన్నారు. ఓడిపోయిన ముస్లిం సైన్యం యొక్క ఒక బృందం మదీనాలోకి ప్రవేశించే తరుణంలో వారు హజ్రత్ ఉమ్మే ఐమన్ రజిను కలుసుకున్నారు, ఆ సమయంలో వారు రజి ఆ సైనికుల ముఖాలపై పడికిళ్ళతో మట్టిని విసిరి వారిని తీవ్రంగా మందలించారు. అంతేగాకా వారు వారి కుదురులను (అంటే స్త్రీలు దారం నేసేవి) తీసుకుని వారిపై విసిరి వేస్తూ మీరు స్త్రీల పనులు చేయండి, మాకు మీ ఖడ్గాలను అప్పగించండి, మేము వెళ్ళిపోరాడుతాము అని గట్టిగా మందలించింది. తదనంతరం, హజ్రత్ ఉమ్మే ఐమన రజి వేగంగా యుద్ధభూమికి పరుగెత్తారు మరియు గాయపడిన వారికి సహాయం చేయడం ప్రారంభించారు. ఆ సమయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చుట్టూ యుద్ధం తీవ్రంగా కొనసాగుతోంది. అయినా కూడ ఆమె ఇతరులకు సహాయం చేస్తుండేవారు. ఆ క్రమంలోనే వారికి విగ్రహారాధకుల బాణం తగిలింది. ఇబ్నే అసీర్ యొక్క పుస్తకం అల్ కామిల్ ఫిత్తారీఖ్‌లో ఈ విధముగా ఉన్నది. హజ్రత్ ఉమ్మే ఐమన రజి సైన్యంలో గాయపడిన వారికి నీరు ఇస్తున్నారని, హిబ్బన్ బిన్ అరికా ఆమెపై బాణం ప్రయోగించగా, ఆమె కింద పడి పోయింది. ఫలితముగా వస్త్రాలు చెల్లాచెదురైనాయి. అందుకు ఆ దేవుని శత్రువు ఉన్మాదంగా నవ్వాడు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఈ ఘటన బాగా కలవరపరిచింది. హుజూర్ (స) హజ్రత్ సాద్ బిన్ అబీ వకాస్ రజికు పల్లెం లేని ఒక బాణం అందించారు మరియు దానిని వేయమని ఆదేశించాడు. హజ్రత్ సాద్ రజి ఆ బాణాన్ని ప్రయోగించాడు, అది హిబ్బన్ ఛాతీలోకి దిగింది. అప్పుడు అతడు తన వీపు వైపు నగ్నంగా పడిపోయాడు. అది చూసి ప్రవక్త (స) నవ్వారు. ప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లం ఇలా అన్నారు: "సాద్ ఉమ్మే ఐమాన్ రజి యొక్క ప్రతీకారం తీర్చుకున్నాడు."

యుద్ధం ముగిసినప్పుడు, విశ్వాసుల నుండి కొంతమంది మహిళలు యుద్ధభూమికి చేరుకున్నారని ఒక జీవిత చరిత్ర రచయిత రాశారు. ముస్లింలు విగ్రహారాధకులను వెంబడించడం ప్రారంభించినప్పుడు ఈ ప్రముఖ మహిళలు యుద్ధభూమికి చేరుకున్నారని మరియు ఆ సమయంలో విజయం ఆసన్నమైందని జీవిత చరిత్ర రచయిత పేర్కొన్నారు. **(ఘజ్వాయే ఉహద్, ముహమ్మద్ అహ్మద్ బాష్మీల్, పేజి 176-177, నఫీస్ అకాడమీ కరాచి)(అర్రహీఖుల్ మఖ్తూమ్, అనువాదదం పేజి 377, అల్ మక్తబతు స్సలఫియ్య లాహౌర్) (సీరత్ ఇన్‌సైక్లోపీడియా సంపుటి 6, పేజి 393, మక్తబ దారుస్సలామ్ రియాజ్)**

సంక్షిప్తంగా చెప్పాలంటే, ముస్లిం మహిళలు యుద్ధభూమికి వెళ్లారు, కానీ దీనికి భిన్నమైన అవకాశాలు ఉన్నాయి, ఎందుకంటే వారు అధికారికంగా ముస్లిం సైన్యంలో భాగం కాదు: 1) ముస్లింల తొలి విజయ వార్త మదీనాకు చేరినప్పుడు, ఈ వార్త విన్న తర్వాత వారు ఉహద్‌కు వచ్చి ఉండవచ్చు. అయితే, వారు వచ్చే సమయానికి యుద్ధ పరిస్థితి మారిపోయింది. ఈ కారణంగా, ముస్లిం మహిళలు కూడా యుద్ధంలో భాగస్వాములయ్యారు.

2) రెండవది, దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) మరణవార్త తెలియగానే, ఈ వీరవనితలు కలత చెంది ఉహద్ కోసం బయలుదేరారని కూడా చెప్పవచ్చును.. కాబట్టి వారు యుద్ధం యొక్క చివరి దశలలో భాగస్వాములయ్యారు. ఈ సమయంలో ఒకవైపు రక్షణకై పోరాడారు. మరోవైపు క్షతగాత్రులకు అండగా నిలిచారు. ఏది ఏమైనప్పటికీ, అల్లాహ్‌కు బాగా తెలుసు.

ఉహుద్ యుద్ధం యొక్క సంఘటనను ప్రస్తావిస్తూ, హజ్రత్ సఅద్ రజి ఇలా తెలిపారు. ఉహుద్ రోజున, దైవ ప్రవక్త (స) సఅద్ రజి కోసం తన స్వంత తల్లిదండ్రులిద్దరిపై ప్రమాణం చేశారు. హుజూర్ (స) ఇలా అన్నారు. విగ్రహారాధకులలో ఒక వ్యక్తి ముస్లింలకు ఇబ్బంది కలిగించాడు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ సఅద్ రజితో ఇలా అన్నారు: "బాణాలు వేయండి! నా తల్లితండ్రులు నీ కోసం త్యాగం చేయుదురు గాకా!" హజ్రత్ సఅద్ ఇలా తెలిపారు, "నేను బాణపు తల లేని ఒక బాణాన్ని అతని విగ్రహారాధకుడి వైపుకు విసిరాను, దాని ఫలితంగా అతను మరణించాడు మరియు అతని వస్త్రములు చెల్లా చెదురైనాయి. ఆ సమయంలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నవ్వుచుండగా నేను చూశాను. **(సహీహ్ ముస్లిం, కితాబ్-ఉల్-ఫజైల్-ఉల్-సహాబా, హదీస్ 6237)**

మరొక కథనంలో, ఈ సంఘటన ఇలా పేర్కొనబడినది. ఒక విగ్రహారాధకుడు అతని పేరు హిబ్బాన్ అని చారిత్రక పుస్తకాలలో గలదు. ఒక బాణాన్ని వేశాడు. ఆ బాణం హజ్రత్ ఉమ్మే ఐమన రజి శరీరం యొక్క దిగువ భాగంలో తగిలింది. ఆ సమయంలో ఆమె క్షతగాత్రులకు నీటిని అందిస్తోంది. దీంతో హిబ్బన్ నవ్వడం మొదలుపెట్టాడు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ సఅద్‌కు ఒక బాణం ఇచ్చారు, అది హిబ్బన్ గొంతులో దిగింది. అతను వెనుకకు పడిపోయాడు, ఫలితముగా అతడు నగ్నుడైనాడు. ఆ దృశ్యాన్ని చూసి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నవ్వారు. **(అల్ అసాబ, సంపుటి 3, పేజి 64, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1995)**

వాస్తవానికి, పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం ఆనందం మరియు చిరునవ్వు అల్లాహ్ యొక్క అనుగ్రహం వలనే అయి ఉంటాయి. ఎందుకనగా, తల కూడా లేని బాణంతో తన మార్గం నుండి ప్రమాదకరమైన శత్రువును అల్లాహ్ తొలగించాడు. (సహి ముస్లిం సంపుటి 13, పేజి 14, అనుబంధం. నూర్ ఫౌండేషన్) నేరుగా చెక్క ముక్క అతనిని చంపగలిగింది.

రచయితలలో ఒకరు ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ధైర్యసాహసాలు మరియు వివేకం గురించి ప్రస్తావించుతూ ఇలా రాశారు. ఖలీద్ బిన్ వలీద్ ఆధ్వర్యంలో ఖురైష్‌ల నుండి వచ్చిన అశ్వికదళం, లోయ పైన కాపలాగా నిలబడిన అబ్దుల్లా బిన్ జుబైర్ రజి మరియు అతని సహచరులను హతమార్చిందని మరియు తదనంతరం వెనుక నుండి ముస్లిం సైన్యంపైకి వచ్చింది. ఆ సమయంలో, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కేవలం తొమ్మిది మంది సహచరులు మాత్రమే ఉన్నారు, ఎందుకంటే మిగిలిన ముస్లిం సైనికులు శత్రువును వెంబడిస్తూ యుద్ధరంగంలోకి లోతుగా వెళ్ళారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖలీద్ బిన్ వాలిద్ మరియు ఖురేషీ గుర్రపు స్వారీలను చూసిన వెంటనే, హుజూర్ (స) సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారు. ఆ సమయంలో హుజూర్ (స) సురక్షిత స్థానం వైపు వెళ్ళడం చాలా సులభం, ఎందుకంటే గుర్రపు స్వారీలు హుజూర్ (స)ను ఇంకా చూడలేదు, కానీ అలా చేసినచో ముస్లిం సైన్యం భారీ నష్టాన్ని చవిచూడవలసి వచ్చేది. హుజూర్ (స) తనను తాను రక్షించుకోగలరు. కానీ అలా చేస్తే అది ముస్లిం సైన్యానికి హాని కలిగించేది. అందువల్ల, హుజూర్ (స) అక్కడి నుండి పారిపోవడానికి బదులు, ముస్లిం సైన్యం వెనక్కి తిరిగి చూసేలా పెద్దగా నినాదం చేశారు, కాని ముస్లిం సైన్యం చాలా ముందుకు వెళ్ళింది. కాబట్టి గుర్రపు స్వారీకి కూడా హుజూర్ (స) గొంతు వినబడుతుంది. అటువంటి గొప్ప పరీక్షల సమయంలో, హుజూర్ (స) యొక్క ఆదర్శప్రాయమైన ధైర్యం మరియు ధైర్యత వ్యక్తమైంది, ఎందుకంటే హుజూర్ (స) తన ప్రాణాలను పణంగా పెట్టి తన సహచరుల

**అహ్‌దీస్ బోధనలు**

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671)

**దుఆ ఆశించువారు:** ***Muhammad Nazeer Ahmad sb, Palakurthy, warangal, (Telangana)***

**అహ్‌దీస్ బోధనలు**

**"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్)

**దుఆ ఆశించువారు:** ***Muhammad Vazeer Ahmad sb Babu, C.C.Kunta, Zila Mahboobnagar, (Telangana)***

ప్రాణాలను రక్షించాలని నిర్ణయించుకున్నారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అరిచారు, "ఓ అల్లాహ్ దాసులారా! ఇక్కడ చూడండి!" హుజూర్ (స) స్వరం మొత్తం యుద్ధభూమిలో ప్రతిధ్వనించడంతో, సహచరులు చాలా దూరంలో ఉన్నందున సున్నితమైన పరిస్థితిని తెలుసుకున్నారు, కాని అప్పటికే ఖురైష్ నుండి గుర్రపు స్వారీ బృందం హుజూర్ (స)ను చుట్టుముట్టింది మరియు హుజూర్ (స) మరియు ఇతర గుర్రపు స్వారీలపై కూడా దాడి చేయడం ప్రారంభించింది. మిగిలిన సైన్యం త్వరగా ముస్లింలను చుట్టుముట్టడం ప్రారంభించింది. **(ఘుజ్వాత్ వా సిరయా, ఫరీదియా ప్రింటింగ్ ప్రెస్ సాహివాల్, పేజీలు 183-184)**

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గాయపడిన స్థితిలో కూడా స్పృహ కోల్పోకుండా ఉండి, సహచరులకు మార్గనిర్దేశం చేయడం మరియు బలాన్ని అందించడం గురించి కూడా ప్రస్తావించబడింది. హజ్రత్ సాద్ బిన్ అబీ వకాస్ రజి సోదరుడైన ఉత్బా బిన్ అబీ వకాస్, హుజూర్ (స) వైపు ఒక రాయిని విసిరాడు, అది హుజూర్ (స) ముఖానికి తగిలింది మరియు దాని ఫలితంగా హుజూర్ (స) దిగువ పార్శ్వ కోత దంతాలు విరిగిపోయాయి మరియు హుజూర్ (స) క్రింది పెదవి చీలింది. అల్లామా హజర్ అల్-అస్కలానీ, బుఖారీ యొక్క వ్యాఖ్యాత ఇలా పేర్కొన్నాడు. దంతాలలో కొంత భాగం విరిగిపోయిందని కాని, దాని మూలం నుండి బయటకు రాలేదని వ్రాశారు. **(ఫతహుల్ బారి, సంపుటి 7, పేజి 464, హదీస్ 4070, ఖదీమి కుతుబ్ ఖాన, కరాచి)**

ఏది ఏమైనా, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉత్బా బిన్ అబీ వకాస్‌కు వ్యతిరేకంగా ఈ క్రింది దుఆ చేసారు: **అల్లాహుమ్మా లా యహూలు అలైహిల్ హౌలు హత్తా యమూత కాఫిరన్** అనగా "ఓ అల్లాహ్! ఒక సంవత్సరం గడిచేలోపు అతన్ని అవిశ్వాస స్థితిలోనే అతనికి మరణాన్ని ప్రసాదించుము. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ హుజూర్ (స) యొక్క దుఆను అంగీకరించాడు మరియు అదే రోజు హాతిబ్ బిన్ అబీ బల్తాఅ రజి చేత చంపబడ్డాడు. హజ్రత్ హాతిబ్ రజి ఇలా పేర్కొన్నారు. ఉత్బా బిన్ అబీ వకాస్ యొక్క ఈ నీచమైన చర్యను చూసిన వెంటనే నేను హుజూర్ (స)ను ఉత్బా ఎటువైపు వెళ్ళాడు అని అడిగాను. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అతను వెళ్ళిన దిశ వైపు చూపారు. నేను వెంటనే అతనిని వెంబడించాడు. చివరకు నేను ఒకచోట అతనిని పట్టుకున్నాను. ఆపై వెంటనే అతనిపై ఖడ్గంతో దాడి చేశాను. ఫలితముగా అతని తల మొండెం నుండి వేరై దూరంగా పడిపోయింది. ఆ తర్వాత నేను అతని ఖడ్గాన్ని, గుర్రాన్ని పట్టుకుని హుజూర్ (స) సన్నిధికి తీసుకొచ్చాను. ఈ వార్త వినగానే ప్రవక్త (స) రెండు సార్లు ఇలా అన్నారు: రజియల్లాహు అన్‌క, రజియల్లాహు అన్‌క అనగా "అల్లాహ్ మీ పట్ల సంతోషించాడు, అల్లాహ్ మీ పట్ల సంతోషించాడు." **(సీరతుల్ హలబియా, సంపుటి 2, పేజి 317, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్)**

ఉహుద్ యుద్ధంలో, హజ్రత్ ఉమ్మే ఉమ్మార రజి అనగా నుసైబా రజియల్లాహు అన్‌హా భర్త అయిన హజ్రత్ జైద్ బిన్ అసిమ్ రజి మరియు ఆమె ఇద్దరు కుమారులు ఖుబైబ్ మరియు అబ్దుల్లా యుద్ధంలో పాల్గొన్నారు. ఈ సంఘటన ఇంతకు ముందు కూడా ప్రస్తావించాను. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారందరికీ సంబంధించి, "అల్లాహ్ మీ ఇంటిపై తన దయను ప్రసాదించుగాక!" లేదా మరొక కథనం ప్రకారం, "అల్లాహ్ మీ ఇంటిపై తన ఆశీర్వాదాలను ప్రసాదించుగాక!" అని దుఆ చేశారు. దీనిపై హజ్రత్ ఉమ్మే ఉమ్మారా రజి హుజూర్ (స)ను ఇలా అడిగారు, "మాకు స్వర్గంలో మీ సామీప్యాన్ని ప్రసాదించండి అని మీరు మా కోసం అల్లాహ్‌తో ప్రార్థించండి." ప్రార్థన చేస్తున్నప్పుడు, ప్రవక్త ఇలా అన్నారు: "ఓ అల్లాహ్! వారికి స్వర్గంలో నా సాంగత్యాన్ని ప్రసాదించు గాక." దీనిపై హజ్రత్ ఉమ్మే ఉమ్మారాహ్ రజి మాట్లాడుతూ, ఈ ప్రపంచంలో తనకు ఏమి జరుగుతుందో అనే దాని గురించి ఇకపై ఆందోళన చెందడం లేదని పేర్కొంది. **(సీరతుల్ హలబియ, సంపుటి 2, పేజి 314, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్)**

ఇది ఈ నిజాయితీగల స్త్రీ సహచరుల గొప్ప ధైర్యం మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల వారి ప్రేమ మరియు విధేయత యొక్క ఆదర్శప్రాయమైన స్థాయి. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క ప్రసన్నతను కోరడం మరియు అతని విశ్వాసం కోసం త్యాగం చేయడంతో పోల్చితే వారు ఈ ప్రపంచం ఏమీ లేదని భావించారు. కొన్ని సమయాల్లో, మహిళలు ప్రాపంచిక ఆకర్షణల ద్వారా ప్రభావితమవుతారు, కానీ ఈ మహిళలు తమ విశ్వాసం కోసం ప్రపంచాన్ని త్యాగం చేయడానికి సిద్ధంగా ఉన్నారు.

మిగిలిన విషయాలు తదుపరి ప్రసంగంలో వివరించబడతాయి, ఇన్ష్-అల్లాహ్. జుమా నమాజ్ తర్వాత, కొంతమంది మృతుల జనాజ నమాజ్‌లను చదివిస్తాను. నేను వారి గురించి కొన్ని వివరాలను కూడా ప్రస్తావిస్తాను.

మొదటి ప్రస్తావన గౌరవనీయమైన ఘస్సాన్ ఖలీద్-ఉల్-నకీబ్ సాహిబ్. అతను సిరియాకు చెందినవాడు మరియు ఇటీవల 78 సంవత్సరాల వయస్సులో మరణించాడు. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్. మృతుడు వసియ్యత్ చేశాడు. మృతుని జ్ఞాపకార్థం భార్య, ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. అతను హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ రాబేహ్ రహ్మహుల్లాహ్ గారి ఖిలాఫత్ సమయంలో బైఅత్ చేసాడు మరియు అతని ప్రచారం వలన అతని కుమారుడు కూడా బైఅత్ చేసాడు. అతని భార్య మరియు కుమార్తె ఇంకా బైఅత్ చేయలేదు.

అతని కుమారుడు హుస్సమ్-ఉల్-నకీబ్ సాహిబ్ ఇలా వ్రాశాడు: "నా తండ్రి నాకు స్నేహితుడు మరియు సహచరుడు లాంటివాడు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి బైఅత్ చేయు మార్గంను వారు నాకు చూపిన వ్యక్తి. 1990వ దశకంలో, మా నాన్న లికా మా అల్-అరబ్ కార్యక్రమం ద్వారా జమాత్‌కు పరిచయమయ్యారు. దీనికి ముందు, మతం పట్ల మా నాన్నగారి అభిప్రాయం ఏమిటంటే, అది ఇతరుల పట్ల దయతో వ్యవహరించడానికి మరొక పేరు. అయినప్పటికీ, అతను లికా మా అల్-అరబ్ కార్యక్రమాన్ని చూసినప్పుడు, ఎవరైన సద్గుణమైన మత పండితుడు ఉన్నట్లయితే, అది ఈ వ్యక్తి, అంటే హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ రాబేహ్ రహ్మ అని మరియు ఈ ప్రజలు ప్రచారం చేసే ఇస్లామే సరైన ఇస్లాం మతం అని పేర్కొన్నాడు. ఆ సమయంలో, మా నాన్నకు 50 సంవత్సరాలు ఉంటాయి. మరియు ఆ వయస్సులో వారు నమాజ్ చదవడం నేర్చుకోవడం ప్రారంభించాడు. అంతకు ముందు, అతను ఎప్పుడూ నమాజు చేయలేదు, కానీ ఆ తర్వాత, అతను తన నమాజ్‌ను క్రమం తప్పకుండా చేసేవారు. అతను తహజ్జుద్ నమాజ్‌ను వదిలిన సందర్భం అంటూ నాకు గుర్తు లేదు. మా నాన్న 2003లో బైఅత్ చేసి ఒక నెల తర్వాత నన్ను కూడా ఒప్పించారు. మరల ఇలా తెలిపారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ రాబేహ్ రహ్మ గారి జీవితపు చివరి రోజులలో జరిగిన సంఘటన ఏమిటనగా, జమాఅత్‌కు చెందిన మిషనరీ అబ్దుల్ హయ్యీ భట్టి సాహిబ్ ద్వారా మా నాన్న అల్-వసీయత్ వ్యవస్థ గురించి తెలుసుకున్నప్పుడు, అతను వెంటనే దానిలో భాగమయ్యాడు. అల్-వసియత్ అనే సంచికను మొదట చదవమని ఆ సమయంలో మా నాన్నకు చెప్పడం జరిగింది. అందుకు దానిని ఖచ్చితంగా చదివి అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తానని మా నాన్న బదులిచ్చారు. అయితే ఇది ఈ పథకం పట్ల నాకున్న ప్రేమ మరియు నా అభిరుచికి ఎలాంటి ప్రభావితం ఉండదు అని చెప్పారు. పైగా దీనిని చదవడం వలన నా నమ్మకాన్ని మరింత పెంచుతుంది అని, ఇది సత్యమైన పథకం అనే నమ్మకం నాకు ముందు నుండే ఉన్నదని కూడ చెప్పారు. మా నాన్నగారు జమాత్‌తో పరిచయమైన తరువాత నుండి వారికి జమాఅత్‌కు చెందిన ఏ సాహిత్యం (లిటరేచర్) లభించిన అతను దానిని పూర్తిగా చదవడానికి ప్రయత్నించేవారు. ఆపై దానిపై తన నోట్స్ కంప్యూటర్‌లో కంపోజ్ చేసేవాడు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ తనకు దీర్ఘాయుష్షును ప్రసాదించమని ప్రార్థిస్తున్నానని, తద్వారా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు ఖులఫా యొక్క సాహిత్యం మొత్తాన్ని చదవగలనని మరియు తద్వారా అతను తన పూర్వ జీవితంలో తప్పిపోయిన వాటిని భర్తీ చేయగలనని మా నాన్న గారు తరచూ నాతో చెప్పేవారు. మృతుడికి హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు." (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*



Love for All Hatred for None
99493-56387
Prop:Muhammad Saleem
MASROOR HOTEL
TEA, TIFFIN, MEALS, CHICKEN-BIRYANI, FAST-FOOD AVAILABLE HERE
Near Naidu Petrol Pump, Khammam Rd. Warangal (Telengana)
Mohammad Saleem (Naib Ameer Zila Jamat Ahmadiyya Warangal (Telengana)

రజియల్లాహ్ తాలా అన్హు రచించిన తఫ్సీర్-ఎ-కబీర్ పట్ల గొప్ప ప్రేమను కలిగి ఉండేవారు. దానిని చాలాసార్లు చదివారు. ఒక అంశంపై నాకు కొంత సమాచారం అవసరమైనప్పుడు, మా నాన్న హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి మరియు ఖులాఫాల సాహిత్యం నుండి నిర్దిష్ట విషయానికి సంబంధించిన అన్ని వివరాలను అందించేవారు. ఇక్కడి నుండి నా జుమా ప్రసంగం ప్రత్యక్ష ప్రసారం కొనసాగుతున్నప్పుడు మృతుడు ఆ జుమా ప్రసంగపు అనువాదాన్ని పు:న పరిశీలించేవారు. అదేవిధంగా, అరబిక్ డెస్క్ ద్వారా తనిఖీ చేయడానికి అతనికి ఏదైనా పనిని కేటాయించినచో దాని కోసం గంటలు గడిపేవారు. నేను అప్పుడప్పుడు కొంచెం విశ్రాంతి తీసుకోమని చెప్పేవాడిని, అందుకు అతను జమాత్ పనిలోనే నాకు విశ్రాంతి చేకూరుతుంది అని నచ్చజెప్పేవారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు ఖులాఫా పుస్తకాల అనువాదాన్ని తనిఖీ చేస్తున్నప్పుడు, అతను భావోద్వేగానికి లోనయ్యేవాడు. వారు బైఅత్ చేసినప్పుడు, వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఒక సహచరుడి వృత్తాంతాన్ని చెప్పారు. అతను బైఅత్ చేసిన తరువాత తన గ్రామానికి తిరిగి వచ్చి ప్రతి తలుపును తట్టి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరణను గూర్చి వారికి తెలియజేసినట్లు పేర్కొన్నారు. ఆ తర్వాత, మా నాన్న ఒక ఐదు నిమిషాల పాటు ఎవరినైనా కలిసినా, వారికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరణ గురించి వారికి తెలియజేసే పద్ధతిని అనుసరించారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరణ గురించిన సంతోషకరమైన వార్తలను తెలియజేయడం తన కర్తవ్యమని మా నాన్న నాకు చెప్పేవారు. ఒకవేళ ఎవరైనా దీన్ని బాగా అర్థం చేసుకోగలిగితే మంచిది. ఒకవేళ వారు అర్థం చేసుకోలేకపోతే, కనీసం నేను విత్తనం చల్లిన వాడిని అవుతాను. ఇక దాని ఎదుగుదలకు కావలసిన పని మార్గదర్శకుడైన అల్లాహ్ చేస్తాడు అని అనేవారు.

సిరియా నుండి వసీమ్ ముహమ్మద్ సాహిబ్ అతని గురించి ఇలా వ్రాసాడు: "జుమా నమాజ్ తర్వాత, మృతుడు చాలా ఆకర్షణీయమైన రీతిలో బోధనలు చేసేవారు. 2019 నుండి 2022 వరకు, సెక్రటరీ ఇషాఅత్‌గా పనిచేసే అవకాశం అతనికి లభించింది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకాలను చదవాలనే గొప్ప అభిరుచి అతనికి ఉంది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పుస్తకాలలో కనిపించే కష్టమైన పదాల అర్థాన్ని మరియు వివరణను అతను తరచుగా వ్రాసుకునేవారు.

అతను హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్హు గారి తఫ్సీర్-ఎ-కబీర్ యొక్క అనువాదాన్ని అధ్యయనం చేశాడు మరియు ప్రవక్తల కథలను తీసి వాటిని సంక్షిప్త పుస్తకంలో సంకలనం చేశాడు. ఈ పుస్తకం జమాత్ యొక్క అరబిక్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంది మరియు జమాత్ సభ్యులు - ముఖ్యంగా పిల్లలు - దీని నుండి చాలా ప్రయోజనం పొందుతున్నారు.

అల్-తక్వా మ్యాగజైన్ సంపాదకుడు అబాదా బార్బోచే సాహిబ్ ఇలా తెలిపారు. "మృతుడు చాలా గొప్ప లక్షణాలను కలిగి ఉన్నాడు. అతను ఖిలాఫత్‌తో అసాధారణమైన ప్రేమ మరియు విధేయత యొక్క బంధాన్ని కలిగి ఉన్నాడు. అతని వయస్సు మరియు ఉద్యోగం ఉన్నప్పటికీ, మృతుడు స్వచ్ఛందంగా అల్-తఖ్వా పత్రిక కోసం తన సేవలను అందించేవాడు. అతనికి బాధ్యతలు అప్పగించినప్పుడల్లా, అతను దానిని గౌరవంగా భావించి పూర్తి చేసేవాడు. 7 సంవత్సరాల పాటు, అల్-తక్వా పాత ఎడిషన్‌లను టైప్ చేయడంలో మరియు కంప్యూటరైజ్ చేయడంలో మృతుడు మాకు చాలా సహాయం చేశాడు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మృతుడిని మన్నించుగాకా!. కరుణించుగాకా!. అతని స్థాయిని ఉన్నతీకరించుగాకా!. మరియు అతని పిల్లల కోసం అతని దుఆలను అంగీకరించుగాకా!.

తదుపరి ప్రస్తావన ప్రియమైన జలీస్ అహ్మద్ మరబ్బి సిల్‌సిలా గారి భార్య నౌషాబా ముబారక్ గారిది. జలీస్ అహ్మద్ గారు ఇక్కడిఆర్కేయు డిపార్ట్‌మెంట్ మరియు అల్ హకమ్‌లో సేవలందిస్తున్నారు. అతని భార్య ఇటీవల పాకిస్తాన్ నుండి తిరిగి వస్తుండగా రబ్వా నుండి లాహోర్‌కు మార్గమధ్యంలో ఒక ప్రమాదానికి గురైనది. దాని ఫలితంగా ఆమె మరణించింది. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వారి జ్ఞాపకార్థం భర్త, తల్లిదండ్రులు, నలుగురు సోదరులు, ఇద్దరు సోదరీమణులు ఉన్నారు. మృతురాలి వసియ్యత్ ప్రక్రియ కొనసాగుతున్న తరుణంలోనే ఆమె అకస్మాత్తుగా మరణించినది. ఏది ఏమైనప్పటికీ, ఇది ఇంకా ప్రక్రియలో ఉంది మరియు ఇన్నా-అల్లాహ్, ఆమె వసియత్ అంగీకరించబడుతుంది. అందుకని, ఆమె ఒక మూసియే.

ఆమె భర్త జలీస్ అహ్మద్ ఇలా వ్రాశాడు, "అనేక గొప్ప లక్షణాలను కలిగి ఉన్న భార్యను నాకు ఇచ్చినందుకు సర్వశక్తిమంతుడైన అల్లాకు నేను కృతజ్ఞుడను. ఆమె జీవిత సమర్పితుడిని వివాహం చేసుకోవాలని నిర్ణయించుకుంది. ఆమె ఎల్లప్పుడూ విశ్వాసానికి ప్రాధాన్యతనిస్తూ ఉండేది. ఆమె ఎప్పుడూ నా నుండి ఏమీ డిమాండ్ చేయలేదు. ఆమె ఎల్లప్పుడూ ఇతరులకు సంతోషాన్నిచ్చే వ్యక్తిగా ఉండేది. ఆమె వివిధ హోదాల్లో జమాఅత్‌కు సేవ చేసింది. ఆమె ఆర్థిక సహాయ కార్యదర్శిగా మరియు సహాయ కార్యదర్శి వాసియత్‌గా సహాయపడింది. ఆమె చాలా కృషి మరియు ఉత్సాహంతో పనిచేసింది. " అతను ఇలా అంటాడు, "ఆమె కూడా నా పనిలో నాకు సహాయం చేస్తుండేది. ఆమె నా జమాత్ పనికి ఎప్పుడూ అభ్యంతరం చెప్పలేదు మరియు ఎప్పుడూ డిమాండ్ చేయలేదు. వాస్తవానికి, ఆమె వక్ఫ్ యొక్క నిజమైన స్ఫూర్తిని అర్థం చేసుకుంది. ప్రతి రంజాన్‌లో, ఆమె పవిత్ర ఖురాన్‌ను అనువాదంతో కనీసం మూడు మరియు కొన్నిసార్లు నాలుగు సార్లు పఠనాలను పూర్తి చేస్తుండేది. ఆమెకు ఖిలాఫత్ పట్ల ప్రగాఢమైన గౌరవం మరియు ప్రేమ ఉంది. ఆమె తల్లి జైబున్ నిసా సాహిబా ఇలా అంటోంది, "చనిపోయినది నా చిన్న కూతురు. ఆమె అందరినీ ప్రేమిస్తుంది మరియు చాలా స్నేహశీలియైనది. ఆమె మాకు చాలా ప్రేమను ఇచ్చింది మరియు నా పిల్లలందరిలో తెలివైనది. ఆమె నమాజ్ చేయడంలో మరియు ఉపవాసాలు పాటించడంలో క్రమం తప్పకుండా ఉండేది మరియు జమాత్ పని చేయడంలో ముందంజలో ఉంటుంది. నేను పీర్ కోట్ థానిలోని హాఫీజాబాద్ గ్రామంలో సదర్ లజ్నాగా ఉన్నప్పుడు ఆమె నా పనిలో నాకు చాలా సహాయం చేసింది. రబ్వాకు వచ్చిన తర్వాత కూడా ఆమె నాకు జమాత్ పనిలో సహాయం చేసింది.

ఆమె సోదరుడు కమ్రాన్ షాహిద్ ఇలా తెలిపాడు. "మృతురాలు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరులైన హజ్రత్ మియాం నిజాముద్దీన్ బఫందహ్ రజి గారి ముని మనవరాలు, ఆమె చిన్నవారితో మరియు పెద్దవారితో ప్రేమానురాగాలతో కలిసి మెలసి ఉండేది. మరియు అందరినీ ప్రేమించేది. ఆమెకు ఖిలాఫత్ పట్ల నిష్కపటత్వం మరియు విధేయతతో కూడిన గొప్ప బంధం ఉంది. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మృతురాలి స్థాయిని ఉన్నతీకరించి, ఆమె తల్లిదండ్రులు, ఆమె భర్త, ఆమె సోదరులు మరియు ఆమె సోదరీమణులకు ప్రతి ఒక్కరికీ సహనాన్ని ప్రసాదించుగాకా!.

తదుపరి ప్రస్తావన రబ్వాకు చెందిన దివంగత అబ్దుల్ హమీద్ ఖాన్ సాహిబ్ భార్య రజియా సుల్తానా సాహిబా గారిది. ఆమె ఐవరీ కోస్ట్‌లో జాతీయ అధ్యక్షుడు మరియు మిషనరీ ఇన్‌ఛార్జ్‌గా సేవలందిస్తున్న అబ్దుల్ ఖయ్యూమ్ పాషా సాహిబ్ గారి తల్లి. 92 ఏళ్ల వయసులో ఆమె ఇటీవల కన్నుమూశారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వారు వసియ్యత్ చేశారు.

ఖయ్యూమ్ పాషా సాహిబ్ ఇలా వ్రాశారు."ఆమె దివంగత గౌరవనీయులైన చౌదరి హమీదుల్లా సాహిబ్, మాజీ వకీల్-ఎ-అలా తహిరిక్-ఎ-జాదిద్ గారి సోదరి. వారు 1929లో అహ్మదీయత్‌ను స్వీకరించారు. మొదటి నుంచీ ఆమెకు రుహానీ ఖజాయిన్‌ను అధ్యయనం చేయడం పట్ల ప్రగాఢమైన అభిరుచి ఉంది. అందుకని, ఆమె తన జీవితమంతా పూర్తి రుహానీ ఖజాయిన్‌ను అనేకసార్లు అధ్యాయణం చేయడంతో పాటు తఫ్సీర్-ఎ-కబీర్ మరియు జమాత్ యొక్క ఇతర

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

99633 83271 Pro. SK.Sultan 97014 62176
Oxygen Nursery
All kind of Plants are Available.
Rajahmundry
Kadiyapu lanka, E.G.dist.
Andhra Pradesh 533126.
#email. oxygennursery786@gmail.com
Love for All...Hatred for None

రచనలన్ను అధ్యయనం చేసింది. ఆమెకు దారుల్ ఉలూమ్ వస్తీ ప్రాంతంలో సదర్ లజ్నా మరియు సెక్రటరీ ఫైనాన్స్‌గా పనిచేసే అవకాశం వచ్చింది. అతను ఇలా వ్రాసాడు, "నా బంధువులు కొందరు మా తల్లితో ఇలా అన్నారు. నీకు ఒక కొడుకు మాత్రమే ఉన్నాడు మరియు భర్త చనిపోయాడు. అలాంటప్పుడు నీ కుమారుడిని కొద్దిగా అలవెన్స్ లభించే జామియాకు పంపించి, మిషనరీగా మార్చడానికి బదులుగా, వేరే రంగానికి పంపించినచో బాగుంటుంది కదా! అని అన్నారు. అందుకు మా అమ్మ బదులిస్తూ, 'అతను జామియాకు వెళ్తాడు. ఆధాయ విషయానికొస్తే, సర్వశక్తిమంతుడైన దేవుడే ప్రదాత మరియు నేను ఆయనను విశ్వసిస్తాను.'" అని చెప్పింది. అతను ఇలా తెలిపాడు. "మా అమ్మ తన పెన్షన్‌ను స్వీకరించిన వెంటనే లేదా ఏదైనా ఇతర మూలం నుండి ఆదాయం పొందిన వెంటనే, ఆమె సెక్రటరీ ఫైనాన్స్ ఇంటికి వెళుతుంది. మరియు వాసియత్ చందా చెల్లిస్తుంది. ఇతర చందాలను కూడ చెల్లించేది. చెందాలు సేకరించేందుకు సెక్రటరీ ఫైనాన్స్ మా ఇంటికి రావాల్సిన సందర్భం ఎప్పుడూ రానివ్వలేదు. ఆమెకు ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. నేను చెప్పినట్లుగా, ఆమె కుమారుడు అబ్దుల్ ఖయ్యూమ్ పాషా ఐవరీ కోస్ట్‌లో మిషనరీ-ఇన్‌చార్జ్‌గా ఉన్నారు మరియు డ్యూటీ ఫీల్డ్‌లో ఉన్నందున, అతను తన తల్లి అంత్యక్రియలకు హాజరు కాలేకపోయాడు. సర్వశక్తిమంతుడైన అల్లా అతనికి సహనం మరియు ఓర్పును ప్రసాదించుగాకా! మరియు అతని తల్లి యొక్క స్థితిని ఉన్నతీకరించుగాకా!.

తదుపరి ప్రస్తావన లాహోర్‌కు చెందిన డాక్టర్ ముహమ్మద్ సలీమ్ సాహిబ్ భార్య బుష్రా బేగం సాహిబా గారిది. ఆమె సిరేలియోన్ మిషనరీ-ఇన్‌చార్జ్ ముహమ్మద్ నయీమ్ అజర్ సాహిబ్ గారి తల్లి. 78 ఏళ్ల వయసులో ఆమె ఇటీవల కన్నుమూశారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఆమే వసియ్యత్ చేసింది. ఆమెకు ఇద్దరు కుమారులు, ఐదుగురు కుమార్తెలు ఉన్నారు. విధి నిర్వహణలో ఉన్నందున, ఆమె కుమారుడు నయీమ్ అజర్ సాహిబ్, తన తల్లి అంత్యక్రియలకు లేదా జనాజ నమాజ్‌కు హాజరు కాలేదు. నయీమ్ అజర్ సాహిబ్ ఇలా వ్రాశాడు, "నా తల్లి జన్మత: అహ్మదీయురాలు కాదు. అయినప్పటికీ, మాకు కొంతమంది అహ్మదీ బంధువులు ఉన్నారు మరియు ఆమెకు సత్యాన్ని కనుగొనాలనే కోరిక ఉంది. ఆమె అల్లాహ్‌ను చాలా ప్రార్థించింది, దాని తర్వాత ఆమె తన హృదయంలో సంతృప్తిని పొందింది మరియు చివరికి, ఆమె 1964లో హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి చేతిలో బైఅత్ చేసింది. ఆమె తన జీవితాంతం ఈ బంధాన్ని విధేయతతో గౌరవించింది మరియు అహ్మదీయత్ కొరకు ఆమె అన్ని విధాలుగా త్యాగం చేయడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంది. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ దయతో, ఆమె దుఆలు ఎక్కువ చేసేవారు మరియు రోజువారీ ఐదు నమాజ్‌లతో పాటు ఆమె తహజ్జుద్ నమాజ్‌లను కూడ క్రమం తప్పకుండా చదివేవారు. ఆమె గొప్ప ధైర్యాన్ని కలిగి ఉంది మరియు ధైర్యవంతురాలు. ఆమె ఇబ్బందులను మౌనంగా భరించేది మరియు ఎప్పుడూ ఫిర్యాదు చేయలేదు. ఆ సమయంలో ఖలీఫా చేసిన ఏదైనా ఆర్థిక విజ్ఞప్తిలో పాల్గొనడంలో ఆమె ఎల్లప్పుడూ ముందంజలో ఉండేది. ఆమె జమాత్‌కు తన ఆర్థిక సహకారాన్ని ప్రారంభ సమయంలోనే అందజేస్తుంది మరియు తరువాత హెచ్చించుతూ చందాలను చెల్లించేది. ఆమె ప్రతి నిరుపేద వ్యక్తికి తనకు చేతనైనంత సహాయం చేస్తుండేది మరియు ఎవరినీ వట్టి చేతులతో తిప్పిపంపించేకాదు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మృతురాలిని మన్నించుగాకా!. కరుణించుగాకా! ఆమే దుఆలను ఆమే పిల్లలకు అనుకూలంగా స్వీకరించుగాకా!.

తదుపరి ప్రస్తావన నార్వేకు చెందిన గౌరవనీయమైన రషీద్ అహ్మద్ చౌదరి సాహిబ్ గారిది. అతను చౌదరి గులాం హుస్సేన్ సాహిబ్ పర్యవేక్షకుడి కుమారుడు, 82 ఏళ్ల వయసులో ఆయన ఇటీవల కన్నుమూశారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్. అతను కొంతకాలంగా అనారోగ్యంతో ఉన్నాడు మరియు అతను తన అనారోగ్యంను చాలా శక్తితో, ధైర్యంతో మరియు సహనంతో పోరాడాడు. 1926లో, అతని తండ్రి, చౌదరి గులాం హుస్సేన్ పర్యవేక్షకుడు సాహిబ్, వ్యక్తిగతంగా ఖాదియన్‌కు వెళ్లి, హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి చేతిలో బైఅత్ చేసే గౌరవాన్ని పొందారు మరియు తరువాత తన జీవితాన్ని ఇస్లాం అహ్మదీయత్ సేవకు అంకితం చేశారు. దారుల్ ఖదా, ఖదియాన్ మరియు రబ్వాలో ఖాజీగా పనిచేసే అవకాశం లభించింది. అతను వివిధ కేంద్ర భవనాల నిర్మాణం మరియు నిర్వహణలో కూడా సేవ చేసే అవకాశాన్ని పొందాడు. చౌదరి రషీద్ సాహిబ్ కూడా రబ్వా యొక్క ప్రారంభ రోజులలో తన తండ్రితో పాటు సేవ చేసే అనేక అవకాశాలను పొందాడు. రెండవ మరియు మూడవ ఖలీఫా కాలంలో, అతను కస్ర్-ఎ-ఖిలాఫత్ మరియు ఇతర జమాత్ భవనాలకు ఎలక్ట్రీషియన్‌గా చాలా పని చేశాడు. అతను 1970లో నార్వేకు వెళ్లాడు, అక్కడ అతను నార్వే యొక్క మొదటి ప్రధాన కార్యాలయ భవనంలో తన స్వచ్ఛంద సేవలతో సహా జమాత్‌కు సేవ చేయడంలో ఎప్పుడూ ముందుండేవాడు. అతను తన సేవల ద్వారా జమాత్‌కు పెద్ద మొత్తంలో డబ్బు ఆదా చేశాడు. అతను జమాత్ నార్వేకు ఉమూర్-ఎ-అమ్మా కార్యదర్శిగా చాలా కాలం పనిచేశాడు.

అతని కుమారులు ముజఫర్ చౌదరి మరియు మునవ్వర్ చౌదరి ఇలా వ్రాసారు: "అతనికి ఖిలాఫత్ పట్ల ప్రగాఢమైన మరియు విస్తారమైన ప్రేమ ఉంది. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మ నార్వే పర్యటనలకు సంబంధించిన అన్ని విషయాలకు అతను బాధ్యత వహించేవాడు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మ అతనిని నార్వేలో తన గైడ్‌గా సూచించేవారు మరియు జుమా ప్రసంగంలో అతని సేవలను కూడా ప్రస్తావించారు. నేను ఖలీఫా అయినప్పటి నుండి, అతను అపారమైన విధేయతను ప్రదర్శించాడు. మేము ఒకరికొకరు ఇంతకు ముందు కూడా తెలుసు, అయినప్పటికీ, మా అనుబంధం తరువాత మరింత పెరిగింది. అతని తండ్రి నాకు చాలా సన్నిహితుడు. మా చిన్నతనం నుండి, చౌదరి గులాం హుస్సేన్ సాహిబ్ ఎల్లప్పుడూ నవ్వుతూ మరియు చాలా ఆహ్లాదకరమైన స్వభావాన్ని కలిగి ఉండటం మేము గమనించాము. చౌదరి రషీద్ సాహిబ్ ప్రవర్తన అతని తండ్రిని చాలా పోలి ఉంటుంది.

సర్వశక్తిమంతుడైన అల్లా అతనిని మన్నించుగాకా!. మరియు కరుణించుగాకా!. మతం నేపథ్యంతో సంబంధం లేకుండా మానవత్వం పట్ల కరుణ చూపడానికి అతను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నాడు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, నలుగురు కుమార్తెలు ఉన్నారు. గౌరవనీయులైన ఇనాముల్ హక్ కౌసర్ సాహిబ్, జాతీయ అధ్యక్షుడు మరియు ఆస్ట్రేలియా జమాత్ మిషనరీ-ఇన్‌చార్జి అతని బావ. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ప్రతి ఒక్కరికీ సహనం మరియు ఓర్పును ప్రసాదించుగాకా!.నేను చెప్పినట్లుగా, జుమా నమాజ్ తర్వాత నేను వీరందరి జనాజ నమాజ్ చదివిస్తాను.

---

## హదీస్ షరీఫ్

హజ్రత్ అబుహురైరా (రజి) ఇలా తెల్పిరి: మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఉపదేశించిరి:- రమజాన్ మాసం వచ్చినచో స్వర్గపు ద్వారములు తెరువబడును, నరకపు ద్వారములు మూయబడును. మరియు షైతాన్‌ను బంధించడం జరుగుతుంది.

**( బుఖారి కితాబు స్సౌమ్, అల్ యఖాలు రమజాన్ అవ్ షహరు రమజాన్)**

హజ్రత్ అబూహురైరా (రజి) ఇలా తెల్పిరి: మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఉపదేశించిరి:- అల్లాహ్ తాలా ఈ విధముగా తెలియ జేయుచున్నాడు, మానవుని ప్రతి పని అతని కొరకు మాత్రమే, కాని రోజా నా కొరకు. నేనే స్వయముగా ఆ రోజాకు ప్రతిఫలమును. అనగా అతని పుణ్యమునకు బదులు అతనికి నేనే ప్రత్యక్షమగుదును. రోజా డాలు వంటిది. మీలో ఎవరైనా ఉపవాసము పాటించుచున్నచో వారు అశ్లీలములు పలుకరాదు. అల్లరి పనులు చేయరాదు. ఇతరులేవరైనా జగడ మాడినచో నేను ఉపవాసము ఉన్నానని తెలుపవలెను. అల్లాహ్ సాక్షిగా తెల్పుచున్నాను. ఉపవాసుని నోటి నుండి వచ్చు వాసన అల్లాహ్ సన్నిదిలో కస్తూరి సువాసన కన్నా పవిత్రమైనది. ఎందుకనగా అతను ఈ స్థితిని కేవలం అల్లాహ్ ప్రీతి కొరకు ఏర్పర్చుకొనెను. ఉపవాసునికి రెండు సంతోషములు గలవు. ఒక సంతోషం అతనికి ఉపవాస విరమణ సమయంలో కలుగగా, రెండవది ఉవవాసాల మూలముగా అతనికి అల్లాహ్ సామీప్యం లభించినప్పుడు కల్గుతుంది.

**( బుఖారి)**

**(1వ పేజి తరువాత )**

మసకబారిన వైభవాన్ని మరల భూమండలంపై సుస్థిర పర్చుటకు మాత్రమే హ్రజత్ ఇబ్రాహీం అలైహిస్సలాం తన కుమారుడిని మరియు ఆ కుమారుడి తల్లిని వదిలివేశాడు. ఆపై కేవలం ఒక సంచి నిండా ఖర్జూరఫలములు మరియు నీటితో కూడిన ఒక తోలు సంచిని మాత్రమే ఆ తల్లి కుమారుడి కోసం వదిలి వచ్చాడు. ఇకపై వారు ఇరువురు ఆ అడవిలోనే శాశ్వితముగా జీవనాన్ని కొనసాగించాలని వారిని గూర్చి దైవం నిర్ణయం తీసుకున్నాడు. నీటితో కూడిన ఒక తోలు సంచి, ఖర్జూర ఫలములతో కూడిన ఒక సంచి ఎన్ని రోజులు వారి అవసరాలను తీరుస్తాయి. ఈ ఇసుక రేణువులు, సూర్యుని కాంతి తప్ప మరేవి కూడ నా భార్యకు , నా కుమారుడికి సహాయం చేయలేవు అని హ్రజత్ ఇబ్రాహీం అలైహిస్సలాం ఆలోచించారు. ఈ ఆలోచన రావడంతోనే వారి మనస్సు దు:ఖంతో నిండిపోయింది. ఫలితముగా కన్నుల వెంట కన్నీరు కారాయి. హ్రజత్ హాజర (రజి) వారి కన్నులలోని కన్నీటిని, తడబడుతున్న నాలుకను చూసి ఏదో పెద్ద విషయమే జరుగుతున్నదని గ్రహించింది. ఆమే హ్రజత్ ఇబ్రాహీం అలైహిస్సలాంనే అనుసరిస్తూ ఇలా అడిగింది. ఇబ్రాహీం! నీవు మమ్ములను ఎక్కడ విడిచి వెళ్ళి పోతున్నావు? ఇక్కడ తినడానికి తిండి లేదు, త్రాగడానికి నీరు లేదు. హ్రజత్ ఇబ్రాహీం అలైహిస్సలాం సమాధానం ఇవ్వాలను కున్నాడు. కాని దు:ఖం వలన నోటి నుండి మాటలు రాలేదు. అప్పుడు మరల హాజర (రజి) నీ ఈ పనిని దేవుని ఆదేశం మేరకు చేస్తున్నావా? లేక నీ ఇష్టానుసారం చేస్తున్నావా? అని అడిగింది. అందుకు వారు తన రెండు చేతులను ఆకాశం వైపు ఎత్తి చూపారు. దాని అర్థం నేను దేవుని ఆదేశానుసారమే ఇలా చేస్తున్నాను. ఆ సమాధానంను విన్న తరువాత విశ్వాసం, నమ్మకం నిండియున్న హాజర (రజి) ఒకవైపు నిండు యవ్వనంలో ఉండగా మరోవైపు తన ఒక్కగానొక్క కుమారుడు మరణపు అంచులోకి వెళ్ళుతున్నాడని తెలిసిన వెంటనే అనుసరించడాన్ని ఆపి " ఒకవేళ ఇది దైవనిర్ణయమే అయినచో దేవుడు ఎన్నడు మాకు అన్యాయం చేయడు " ప్రతిసమాధానంను ఇచ్చింది. చివరికి నీళ్ళు మరియు ఖర్జూరపు ఫలములు కూడ అయిపోయాయి. ఆ ప్రాంతంలో తినడానికి త్రాగడానికి ఏమి కనిపించక పోయినా కూడ హ్రజత్ హాజర (రజి) ఆకలి దప్పికలతో కూడిన తన కుమారుడి బాధను చూసి తట్టుకోలేక ఎవరైన కనిపిస్తారేమో, కనిపించినచో వారిని నీళ్ళు అడుగవచ్చును అని ఒక కొండపైకి ఎక్కిచూడసాగింది. తన కను చూపు మేరకు నలువైపుల మొత్తం చూసింది. కాని ఆమేకు ఎక్కడ కూడ నీటి ఆనవాళ్ళు కనిపించలేదు. ఆమే ఆ దు:ఖంతోనే ఆ కొండనుండి క్రిందికి దిగి మరొక కొండను ఎక్కిచూసింది. అక్కడి నుండి చూసిన కూడ ఎక్కడ కూడ నీటి ఆనవాళ్ళు కనిపించలేదు. ఆ బాధ మరియు దు:ఖంతోనే హ్రజత్ హాజర రజి 7 సార్లు అటు నుండి ఇటు, ఇటు నుండి పరుగెత్తింది. చివరికి ఏమి చేయాలో తెలియక ఆమే గుండే ధైర్యం కుప్ప కూలి పోయింది. అంతలోనే అల్లాహ్ తాలా "ఓ హాజర! దేవుడు నీ కుమారుడి అవసరాలను తీర్చినాడు. వెళ్ళి చూడుము" అని తన దైవవాణి ద్వారా తెలియజేశాడు. హ్రజత్ హాజర రజి వెనుదిరిగి వచ్చి చూసింది. ఎక్కడైతే ఆ బాలుడు దాహంతో తల్లడిల్లుతున్నాడో అక్కడే ఒక నీటి చెలిమ ఎగిసిపడుతూ కనిపించింది. ఈ చెలిమనే జమ్‌జమ్ నీరు అని అంటారు. నిజానికి పట్టరాని సంతోషం కల్గినప్పుడు పాడే ఆనందమయమైన గీతాన్నే జమ్ జమ్ అని అంటారు. హ్రజత్ హాజర (రజి) గారే ఆ చెలిమకు జమ్ జమ్ అని నామకరణం చేసినట్లు తెలుస్తుంది. ఎందుకనగా ఆ చెలిమ ద్వారా తన కుమారుడి మోక్షంను చూసి ఆనందంలో కృతజ్ఞతతో ఆ పాట పాడి ఉండవచ్చును. అల్లాహ్ తాలా ఆ విధముగా నీటి ఏర్పాటును చేశాడు. ఇప్పుడు ఆహారపు చింతన కల్గసాగింది. దైవికముగా ఒక బృంధం దారి తప్పి హ్రజత్ హాజర (రజి) మరియు ఆమే కుమారుడు ఉన్నటు వంటి ఆ ప్రాంతానికి చేరుకున్నది. ఆ బృంధ సభ్యులకు తీవ్రమైన దాహం వేస్తుంది. వారు అక్కడ నీటి చెలిమను చూసి హ్రజత్ హాజర (రజి)తో "మేము మీ ప్రజానికంగా ఇక్కడ జీవించాలనుకుంటున్నాము. కావున మేము ఇక్కడ జీవనాన్ని కొనసాగించుటకు అనుమతిని ఇవ్వండి" అని అడిగారు. హ్రజత్ హాజర (రజి) వారికి అనుమతిని ఇచ్చింది. అలా వారు అక్కడ హ్రజత్ హాజర (రజి) మరియు ఇస్మాయీల్ గార్ల ప్రజానికంగా జనజీవనాన్ని సాగించడం మొదలు పెట్టారు. ఇస్మాయీల్ యుక్తవయస్సుకు చేరుకోక ముందే అల్లాహ్ తాలా వారిని అలా ఆ ప్రాంతానికి రాజును చేశాడు.

**(బుఖారి కితాబుల్ బదఅల్ ఖల్క్).**

నేటి వరకు హజ్‌యాత్రికులు హజ్ పరంపరలో భాగంగా హ్రజత్ హాజర (రజి) గారి జ్ఞాపకార్థం సఫా మరియు మర్వా అనే కొండలపై 7సార్లు పరుగెడుతుంటారు. ఇలా పరుగెత్తడం అనేది హ్రజత్ హాజర (రజి) అడుగుజాడలో తాము నడుస్తున్నట్లుగా ఒక అంగీకార సూచిక. ఒకవేళ దేవుని మార్గంలో ఏదేని సమయంలో మా ఆత్మీయులను విడిచి పెట్టవలసి వచ్చినచో మేము విడిచిపెట్టుటకు సిద్ధముగా ఉన్నాము అని తెల్పుటకే ఈ పరుడిగు కార్యక్రమము. కావున ఇస్లాం నిర్ణయించిన ప్రార్థనలలో హజ్ కూడ ఒక ప్రధానమైన ప్రార్థన ఘట్టం. ఏ వ్యక్తి అయినా పవిత్రమైన మక్కాకు హజ్ యాత్రకు వెళ్ళినచో అతడు హజ్ విధాన ప్రక్రియను పూర్తి స్థాయిలో నిర్వర్తిస్తాడు. ఆ నిర్వాహణ క్రమంలో భాగంగానే " దైవ మార్గంలో అర్పించుబడు వారు ఏ విధముగా శాశ్వితముగా సజీవులుగా మిగిలిపోతారు " అనే చిత్రం అట్టి వ్యక్తి కన్నుల ముందు కదలాడుతుంది.

**(తఫ్సీరే కబీర్, సంపుటి 6, పేజి 32).**

**జమాఅత్ అహ్మదియ్య జర్మని 2019 వార్షిక బహిరంగ ముగింపు సమావేశంలో సయ్యదినా హ్రజత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ప్రసంగించినటు వంటి విశ్వాసభరిత ప్రసంగం.**

(గత సంచికలో)

కావున ఇక్కడికి ప్రస్థానం చేసి వచ్చిన ప్రతి ఒక్కరికి హుజూర్ (స) ఆదర్శం ఒక ఉదాహరణ కావలెను. ఇక్కడి ప్రభుత్వాలు మనకు ఆశ్రయాన్ని కల్పించి అన్ని రకాల సౌకర్యాలను ఏర్పర్చినాయి. కావున ఈ ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఈ దేశ అభ్యున్నతి కొరకు తమ శక్తిసామర్థ్యాలన్నింటిని ఉ పయోగించాలి. అదే విధముగా ఈ దేశ ప్రజలకు కేవలం ఇస్లాం బోధనలను పరిచయం చేయడం కాకుండా స్వయముగా ఆచరిస్తూ స్వచ్ఛమైన ఇస్లాం బోధనలు ఇలా ఉంటాయని తెలియజేయండి. మరల గుర్తుంచుకోవలసిన ముఖ్య విషయమేమనగా ఈ దేశానికి ఎలాంటి నష్టం వాటిల్లకుండా చూసుకోవాలి. అదే విధముగా తప్పుడు విధానాల ద్వారా ప్రభుత్వాల నుండి సహకారం పొందాలని గాని, మరే విధముగానైన ప్రయోజనంను పొందాలని గాని చూడకూడదు. ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా మనకు ఇస్లాం ధర్మము లభించినందుకు, అన్ని రకాల గుణగణాల ఆంతర్యము, వాటి ఉన్నత ప్రామాణికమును గూర్చి మనకు అవగాహన కల్పించినందుకు మనం ఎల్లప్పుడు కృతజ్ఞతను వ్యక్తపర్చాలి. ఈ విషయమును గూర్చి హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహి అస్సలాతో వస్సలాం ఇలా తెల్పినారు: " అల్లాహ్ తాలా సంపూర్ణమైన, సదా కొనసాగునట్టి సిద్దాంతాల విధానాలను ఎలాంటి కష్టము, బాధను అనుభవించకుండానే మనకు మన ప్రియతమ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా తెలియజేయడం అల్లాహ్ తాలా యొక్క గొప్ప అనుగ్రహపు చిహ్నముగా చెప్పుకోవచ్చును. " ఎలాంటి కృషి చేయకున్నను అతడు మనకు సన్మార్గమును చూపినాడు. "ఆనాటి ప్రజలకు ఆ కాలంలో చూపినటు వంటి మార్గము నేటికి అనేక మంది విద్వాంసులకు కూడ అవగతం కాలేదు. అందుకే అల్లాహ్ తాలా అందించిన ఈ అనుగ్రహాలకు, శుభములకు కృతజ్ఞతలు తెలియజేయండి. కృతజ్ఞత అనగా స్వచ్ఛమైన సిద్ధాంతాలను అనుసరించిన తరువాత రెండవ భాగముగా స్వచ్ఛమైన మనస్సుతో సత్కార్యములను ఆచరించుము. ఆపై తమ స్థితిగతులను చక్కదిద్దుకుంటూ ఆ సిద్ధాంతాలపై నిలకడగా ఉంచాలని, సత్కార్యములను ఆచరించు భాగ్యమును అనుగ్రహించాలని దుఆలు కూడ చేయవలెను. "(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 149-150).

ఒక అహ్మదీయుడు చూపవలసిన నిజమైన కృతజ్ఞత విధానం ఇది.

మరొక లక్షణం న్యాసమును చెల్లించడం, వాగ్దానాన్ని నెరవేర్చడం.

వల్లజీన హుం లి అమానాతిహిం వ అహ్‌దిహిం రావూన్ .

(మోమిన్:9)

మరల వారు అనగా విశ్వాసులు తమ న్యాసములను, వాగ్దానములను గుర్తు ఉంచు కుంటారు. వాటిని ఏ విధముగా నెరవేర్చవలెను అనే విషయాన్ని మనం చూద్దాం. ఈ లక్షణపు ఉన్నత ప్రామాణికాన్ని కూడ ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏ విధముగా నెలకొల్పారు. మన ముందు ఏ విధమైన ఆదర్శమును చూపారు? అని చూద్దాం. ఒక కథనములో ఈ విధముగా గలదు. ఇస్లామీయ సైన్యం ఖైబర్ కోటలను ముట్టడించిన సమయంలో ఆ కోటలోని ఒక యూద నాయకుని గొర్రెల కాపరి గొర్రెలతో సహా ఇస్లామీయ సైన్యపు ఆధినంలోకి చేరుకున్నాడు. ఆపై ఇస్లాంను స్వీకరించాడు. అతడు ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని ఓ రసూలుల్లాహ్! నేను ఇస్లాంను స్వీకరించాను. నేను యూదుల వద్దకు వెళ్ళాలనుకోవడం లేదు. ఒకవేళ నేను వారి వద్దకు చేరుకున్నచో వారు నాపై దౌర్జన్యం చేస్తారు. కాని వారి గొర్రెలు నా వద్ద ఉన్నవి. వీటిని నేను ఏం చేయాలి? అని విన్నవించుకొనెను. ఇతడు యూదుల గొర్రెల కాపరి. యూద నాయకులు అతని యజమానులు. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం " నీవు ఆ గొర్రెలను తీసుకొని కోట గుమ్మం వరకు వెళ్ళి వాటిని గుమ్మం వైపు మరలగొట్టుము. అవే వాటి యజమానుల వద్దకు వెళ్ళిపోవును" అని తెల్పిరి. ఫలితముగా ఆ కాపరి కోట గుమ్మం వరకు మరలగొట్టి రాగా, కోటలో ఉన్న యూదులు వాటిని వాటి యజమానుల వద్దకు కొట్టుకొనిపోయారు. (సీరత్ ఇబ్నే హిష్షామ్, పుట 517, జికర్ అల్ మసీర్ ఇలా ఖైబర్, ప్రచురణ దార్ ఇబ్నే హజమ్ బేహ్‌రూత్ 2009)

న్యాసమును, నమ్మకాన్ని యుద్ధ సమయంలో కూడ పూర్తి చేయుటకు ఇదొక ఉత్తమమైన ప్రామాణికమునకు ఉదాహరణ. శత్రువుల సంపద చేతికి

చిక్కింది. అయినా కూడ ముసల్మానుడైనందున హుజూర్ (స) అతనికి అన్నిటి కంటే ముందుగా న్యాసమును, నమ్మకానికి చెందిన ప్రామాణికము ఉన్నతముగా ఉండాలని, ఆ సంపదపై నీకు గాని, మాకు గాని ఎలాంటి హక్కులేదని, ఆ సంపదను దాని యజమాని వరకు చేరునట్లు చూడాలని నేర్పించడం జరిగింది. నేటి కాలంలో ఈ అభివృద్ధి చెందిన దేశాలలో ఎక్కడ యుద్ధం జరిగినను మీకు ఇలాంటి ఉత్తమమైన ప్రామాణికము కనిపించదు. ఇస్లాంపై, ఇస్లాం బోధనలపై ఆరోపణలు చేయువారే అందరి కంటే ఎక్కువగా నమ్మక ద్రోహానికి పాల్పడుతుంటారు.

మరల వాగ్దానాన్ని నెరవేర్చు విషయాన్ని చూసినచో శత్రువులు కూడ హుజూర్ (స) వాగ్దానాన్ని నెరవేర్చేవారని సాక్ష్యనిచ్చారు. హర్‌ఖిల్ ఆస్థాన సభలో "నేటి వరకు ఆ వ్యక్తి మాతో వాగ్దానం భంగం ఎన్నడు చేయలేదు" అని అబూసుఫ్యాన్ అంగీకరించక తప్పలేదు. (సహీ ముస్లిం, కితాబుల్ జిహాద్ వయసీర్, బాబ్ కుతుబ్ న్నబియ్యు ఇలా హర్‌ఖిల్ ములఖ్ షామ్... హదీస్ 1773)

మరల హుదేబియా ఒప్పందమును చూసుకున్నచో ఒకవైపు ఒప్పందము వ్రాయబడుతుంది. మరోవైపు ఒక వ్యక్తి గొలుసులతో బంధించబడి, ఆ వ్యక్తి ఇస్లాంను స్వీకరించినందుకు గొలుసులతో బంధించడం జరిగింది. తనకు ఆశ్రయం కల్పించమని విన్నవించుకోగా, ఆ వ్యక్తి తండ్రి ఇంకా ఇస్లాం స్వీకరించలేదు. పైగా ఒప్పంద సమయంలో అవిశ్వాసులతో కలసి అతని తండ్రి అక్కడే కూర్చొని ఉన్నాడు. అతని తండ్రి హుజూర్ (స)తో ఒప్పందము జరిగింది. కావున ఒప్పందం ప్రకారం మీరు ఏ వ్యక్తిని కూడ మీరు మీ వెంట తీసుకవెళ్ళకూడదు. కావున అతడు అరిచిన, యాచించిన ఆ వ్యక్తిని కూడ మీరు మీ వెంట తీసుకవెళ్ళకూడదు అని తెలిపెను. అందుకు ఆ వ్యక్తి నేను మరల అవిశ్వాసుల చేతికే అప్పగించబడుతున్నానా?. వారు నన్ను బాధించెదరు అని అరిచి గగ్గోలు పెట్టసాగెను. అందుకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవును అని సమాధానమిస్తూ, ఎందుకనగా ఒప్పందం జరిగింది అని తెలిపినారు. వాస్తవానికి అప్పుడు ఇంకా ఒప్పందం వ్రాస్తూనే ఉన్నారు. కొన్ని నిబంధనలు లిఖించబడ్డాయి. కాని వాటిపై ఇరుపక్షాల వారి సంతకాలు కాలేదు. అయినా కూడ హుజూర్ (స) నిబంధనలు లిఖించబడ్డాయి. కావున ఒక గొప్ప లక్ష్యము కొరకు ఈ ఒప్పందం కొరకు నీవు త్యాగం చేయవలసి ఉంటుంది అని, అందుకే తిరిగి వెళ్ళిపొమ్మని ఆ వ్యక్తికి తెలుపడం జరిగింది. మరల ఈ వ్యక్తికి "నీవు కొన్ని రోజులు సహనం పాటించుము. అల్లాహ్ తాలా మీ కొరకు త్వరలోనే సులువైన ఏర్పాట్లు చేయును అని" శుభ వార్తనిచ్చెను. మరల హుజూర్ (స) ఇలా తెల్పినారు: ఆ ఒప్పందం వలన నేను నిస్సహాయుడనైనాను. ఎందుకనగా నేను వాగ్దాన భంగం చేయను . (సీరత్ ఇబ్నే హష్షామ్, పుట 504, అమరుల్ హుదానతు అమర్ అబి జందల్ ఇబ్నే సుహైల్ బిన్ అమూ. ప్రచురణ దార్ ఇబ్నే హజమ్ బెహ్‌రూత్ 2009).

హుజూర్ (స) వాగ్దానాలను నెరవేర్చు ప్రామాణికము ఇది. నేటి ప్రాపంచిక ప్రభుత్వాలు ఈ ప్రామాణికానికి దగ్గర్లో కూడ లేవు. ఈ రోజు ఒక ఒప్పందం జరిగితే అది రేపటి రోజున రద్దు చేయబడుతుంది. కావున మనం కూడ మన స్థితిగతులను ఎప్పటికప్పుడు పరీక్షించుకోవాలి. తమ రోజు వారి జీవితాలలో మనం మన ఉదాహరణలను చూసుకోవాలి. మన కుటుంబ జీవితంలో కూడ మనం చేసిన వాగ్దానాలను నెరవేర్చుతున్నామా? లేదా అని చూసుకోవాలి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కుటుంబ పరమైన జీవనంలో కూడ వాగ్దానాలను నెరవేర్చు విషయంను గూర్చి తెల్పుచూ ఇలా అన్నారు. ఒక వ్యక్తి తన భార్యతో సహజీవనం కొనసాగిస్తూ, మరల ఆ భార్యకు చెందిన విషయాలను ప్రపంచీకులకు తెలుపడం ప్రళయదినమున పెద్ద మోసముగా భావించబడుతుంది. ( ముస్లిం కితాబుల్ న్నికా, బాబ్ తహరీము అష్ష సిర్రు ఇమ్రాఅతి హదీస్ 1437).

నేడు మనం చూస్తున్నదేమిటి? కొందరు చాలా నీచముగా వ్యవహరిస్తుంటారు. చాలా దుర్మార్గమైన, అవమానకరమైన పనులు చేస్తుంటారు. ఇతరులకు కేవలం నోటితో చెప్పడమే కాకుండా వాట్సప్ ద్వారా, మీడియా ద్వారా, మెసెంజర్ ద్వారా, ట్విటర్ ద్వారా విషయాలను చేరవేస్తుంటారు. ఇది అన్ని కంటే పెద్ద ద్రోహం అనబడుతుంది. ఇలాంటి పనులు చేయకూడదని అల్లాహ్ తాలా హెచ్చరించెను. ఒకవేళ విడాకులు తీసుకున్న కూడ ఒకరు మరొకరి లోపాలను బహిర్గతం చేసుకొనే హక్కు వారికి లేదు. ఇది చాలా పెద్ద ద్రోహం అనబడుతుంది. ఇలాంటి వారు అల్లాహ్ తాలా శిక్షకు గురవుతుంటారు. ఈ విషయంను గూర్చి అల్లాహ్ తాలా తప్పక ప్రశ్నించును.

కావున ఇలాంటి వారు తమ గురించి ఆలోచించుకోవలెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒకచోట వాగ్దానంను నెరవేర్చు విషయంను గూర్చి ఈ విధముగా తెల్పినారు: "తమ హృదయాలను స్వచ్ఛపర్చుకొనువారు ఎంతటి అదృష్టవంతులు. తమ హృదయాలను అన్ని రకాల మలినాల నుండి శుభ్రపర్చుకుంటారు. ఆపై తమ దేవునితో విధేయతతో కూడిన వాగ్దానంను చేస్తారు. ఎందుకనగా వారు ఎన్నడు వృధా చేయబడరు. దేవుడు కూడ ఎన్నడు వారికి అవమానాన్ని కల్పించడు. ఎందుకనగా వారు దేవుని వారలు, దేవుడు వారి వాడగను. అతడు వారిని అన్నికష్టాల నుండి కాపాడును. "

(కిస్తినూహ్, రుహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 19–20)

కావున దేవునితో ఒక ప్రత్యేక అనుబంధమును ఏర్పర్చుకున్నప్పుడే అతని ఆదేశాలను పాటించడం జరుగుతుంది. కుటుంబ పరమైన వాగ్దానాల నుండి బయటి ప్రపంచానికి చెందిన వాగ్దానాల వరకు నెరవేర్చడం జరుగుతుంది. ఇతర అనుబంధాలను నెరవేర్చుకొనుటకు కూడ ఈ నిబంధనలు వర్తిస్తాయి. వ్యాపార ఒప్పందాలు, వాగ్దానాలకు కూడ ఈ నిబంధనలే వర్తిస్తాయి. దేవుని ప్రీతి కొరకే అన్ని రకాల వాగ్దానాలను తమ ముందు పెట్టుకొని అన్ని రకాల నష్టాల నుండి కాపాడబడుటకు దేవుని ఆదేశాల కారణముగా వాగ్దానాలను నెరవేర్చడం జరుగుతుంది. ఇదే ఒక స్వచ్ఛమైన అహ్మదీయుడి బాధ్యత. ఒక స్వచ్ఛమైన ముసల్మానుడి బాధ్యత.

మరల విధేయత ఒక గొప్ప విశిష్ట లక్షణం. దానిని గూర్చి అల్లాహ్ తాలా ఈ విధముగా తెలియజేస్తున్నాడు.

వ ఇబాదుర్రహ్మా నిల్లజీన యమ్‌షూన అలల్ అర్‌జి హౌనన్ వ ఇజా ఖతబహుముల్ జాహిలూన ఖాలు సలామా (ఫుర్ఖాన్: 64)

అనగా కరుణామయుడి స్వచ్ఛమైన దాసులు ఎవరనగా, భూమిపై శాంతియుతముగా నడుస్తారు, ఎప్పుడైన మూర్ఖులు వారితో దురుసుగా మాట్లాడుతున్నప్పుడు వారితో వారు తగువులాడరు, పైగా మేము మీ క్షేమము కొరకు ప్రార్థిస్తున్నామని చెప్పి అక్కడి నుండి వైదొలుగుతారు. అనవసర విషయాలు మాట్లాడరు. ఈ విషయంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నడవడిక ఎలా ఉండేదో చూద్దాం. హజ్రత్ ఉమర్ రజి ఇలా ఉల్లేఖించారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పుచుండగా నేను విన్నాను: క్రైస్తవులు మరియమ్మ కుమారుడైన ఏసును పొగడినట్లుగా మీరు నన్ను అతిగా పొగడకుము. నేను కేవలం అల్లాహ్ దాసుడిని. కావున మీరు కూడ నన్ను కేవలం అల్లాహ్ దాసుడు, అతని సందేశహరుడని మాత్రమే పలుకుము. (సహీ బుఖారి, కితాబుల్ అహదీసుల్ అన్బియా, బాబ్ ఖౌలుల్లాహ్ వ అజ్‌కర్ ఫిల్ కితాబి మరియము... హదీస్ 3445).

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక సందర్భములో ఈ విధముగా తెల్పినారు: ఈ ప్రపంచములో మన దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కాకుండా మరేవ్వరికి కూడ సంపూర్ణమైన ఆదర్శం లభించదు. ప్రళయ దినము వరకు కూడ లభించదు. మరల చూడండి! సర్వాధికారాలు లభించినప్పటికి కూడ హుజూర్ (స) ఎల్లప్పుడు దాసుడిగానే ఉన్నారు. అందుకే పదే పదే

ఇన్నమా అనా బషరున్ మిస్‌లుకుం (అల్ కాఅఫ్:111)

అని పలుకేవారు. చివరికి దైవఏకత్వంతో కూడిన వాక్యములో కూడ హుజూర్ (స) దాసుడనే నియమాన్ని ఒక భాగంగా చేర్చడం జరిగింది. అలా అంగీకరించనిదే ఒక ముసల్మానుడు ముసల్మానుడు అనబడలేడు. అందుకే ఆలోచించండి! మరల ఆలోచించండి! ఉన్నత శిఖరానికి చేరుకొని కూడ దాసుడననే భావాన్ని మరిచిపోనటువంటి సంపూర్ణ మార్గదర్శకుని జీవితం మనకు ఇతరుల గురించి ఇలా ఆలోచించడం, అలా మాట్లాడుకోవడం వంటివన్ని అనవసరమని, వ్యర్థమైనదనే పాఠాన్ని బోధిస్తుంది.

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 117–118).

మరల హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక సందర్భములో ఈ విధముగా తెల్పినారు: మీరు మీ సమస్యల పరిష్కారం కొరకు నా వద్దకు వస్తుంటారు. నేను కూడ ఒక మానవుడినే. బహుశా మీ ఇరువురిలో ఒకరు మరొకరిని మించి మాటకారితనంతో ఆధారాలను ప్రవేశ పెట్టవచ్చును. ఆ వాదనలు విన్న తరువాత వాదనలకు అనుగుణముగా ఎక్కువ ఆధారాలు, సాక్ష్యాలను చూపించువారి పక్షంలో నేను తీర్పు నిస్తుంటాను. కావున ఆ ఆధారాలు, సాక్ష్యాల దృష్ట్యా నేను ఎవరికైన వారి సోదరుడి ఆస్తిలో నుండి కొంత భాగమును ఇచ్చినచో అనగా వాస్తవానికి అది అతని సోదరుడికే చెందినదైనను వాదనలు, సాక్ష్యాలు మరొకరికి అనుగుణముగా ఉన్నందున నేను వారి పక్షంలో తీర్పునివ్వవచ్చును. అప్పుడు అతడు దానిని తీసుకోకుండా నిరాకరించవలెను. ఎందుకనగా ఒకవేళ అలా తీసుకున్నచో నేను అతనికి ఒక నిప్పు కణం ఇస్తున్నానని అర్థం చేసుకోవలెను. (సహీ బుఖారి, కితాబుల్ షహదత్, బాబ్ మన్ అఖామ అల్ బైనతు బఅద యమీని హదీస్

2680).

మీ పక్షంలో తీర్మాణం చేయించుకోగలరు. కాని ఆ తీర్మాణం నిప్పు కణంతో సమానం. కావున ఆ నిప్పు కణం నుండి దూరముండుటకు ప్రయత్నించుము. అనగా నరకపు అగ్ని నుండి నిన్ను నీవు కాపాడుకో. ఇది నాది కాదు అని స్పష్టముగా తెలియజేయుము. అది ఎవరికి చెందునో ఖచ్చితముగా తెలియజేయుము.

కావున ఎవరైతే తప్పుడు తీర్మాణాలు చేయించుకోవడం కోసం ప్రయత్నాలు చేయుదురో వారిది చాలా భయంకరమైన స్థితి. హుజూర్ (స) ఇంట్లో కూడ ఎంతో వినయంగా ఉండేవారు. వారి (స) స్థితిని, వారు వారి భార్యలకు సహకారం చేయు విషయమును గూర్చి హజ్రత్ ఆయిషా రజియల్లాహు తాలా అన్హా ఇలా తెల్పుచున్నారు: రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం తమ గృహంలో గృహిణిలకు ఇంటి పనులలో సహాయం చేసేవారు. హుజూర్ (స) స్వయముగా తమ దుస్తువులను తామే ఉతుకునే వారు. ఇంటిని ఊడ్చేవారు. స్వయముగా ఒంటెను కట్టేసేవారు. నీళ్ళు తీసుకవచ్చే జంతువులకు స్వయముగా గడ్డి వేసేవారు. మేకల పాలు పితికేవారు. తమ పనులన్ని తామే స్వయముగా చేసుకునేవారు. సేవకులతో ఏదైన పని చేయించుకున్నచో అందులో కూడ వారికి సహకరించేవారు. చివరికి వారితో కలసి పిండిని కలిపేవారు. (అష్షిఫా బతఅరీఫ్ హుఖూఖుల్ ముస్తఫా పుట 176, హదీస్ 271,272, 273. బాబ్ అస్సాని ఫసల్ ఫి తవాజిఅ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రచురణ జాయిజతు దబి అద్దవలియతు లిల్ ఖుర్ఆన్ అల్ కరీం 2013) (వసాయిలుల్ వసూల్ ఇలా షిమాఇలి ర్రసూలు సల్లల్లాహు అలైహి వసల్లం సంపుటి 1, పుట 241, దారుల్ మిన్హాజ్ జద్దా 1425 హిజ్రి, ఇజా షామల)

నేటి కాలంలో గృహాలలో పురుషులు గర్వాన్ని ప్రదర్శిస్తుంటారు. బట్టలు సమయానికి ఉతకలేక పోయినచో ఇంట్లో గొడవలు చేస్తుంటారు. వాస్తవానికి ప్రజలు నేడు దుస్తువులను చేతులతో ఉతకడం లేదు. వాషింగ్ మిషిన్ ఇంట్లోనే ఉంటుంది. స్వయముగా వారు కూడ వాషింగ్ మిషన్‌లో బట్టలు వేసి ఉతుక్కొవచ్చును. కాని ఈ చిన్నపాటి పనిని కూడ చేసుకోలేక పోవుచున్నారు. ఇల్లు ఊడవడం వంటి పనులే లేవు. వాటికి బదులుగా హొవెర్‌లు వచ్చాయి. ఎలాంటి కష్టం తెలియకుండా హొవెర్‌ను ఇంట్లో తిప్పినచో పని అయిపోతుంది. అయినా కూడ వేషాలు వేస్తుంటారు. అందుకే కుటుంబాలలో రోజు రోజుకు కలహాలు పెరిపోతున్నాయి. అందుకే అహ్మదీయులమైన మనం మన నడవడికను పరిశీలించుకోవాలి.

మరల ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి బయటి ప్రపంచపు వ్యవహారమును చూసినచో అందులో కూడ మనకు ఒక ఆదర్శవంతమైన ఉదాహరణ కనిపిస్తుంది. ఈ విషయమును గూర్చి తెల్పుచూ హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పుచున్నారు: “ గర్వితుడు దేవుని సింహాసంపై కూర్చోవాలని భావిస్తుంటాడు. కావున ఇంతటి దుష్ట ఆలోచనల నుండి ఎల్లప్పుడు శరణు వేడుకొనుము. నిశ్చయముగా అల్లాహ్ తాలా నీ కొరకు వాగ్దానాలు చేసినను. అప్పుడు కూడ నీవు వినమ్రతనే అవలంభించుము. ఎందకనగా వినమ్రతను అవలంభించువారే దేవుని ప్రేమికులు అవుతారు. చూడండి మన దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి విజయాలు గత ప్రవక్తలందరి కన్న ఎన్నో రెట్లు అధికముగా ఉన్నప్పటికి హుజూర్ (స) కు అల్లాహ్ తాలా విజయంను చేకూర్చిన ప్రతిసారి వినమ్రతను అవలంభించేవారు.

ఒకసారి జరిగిన సంఘటన. ఒక వ్యక్తిని హుజూర్ (స) వద్దకు బంధించి తీసుకరావడం జరిగింది. అతడు హుజూర్ (స) ను చూసి భయంతో కంపించి పోతుండెను. కాని అతనిని హుజూర్ (స) వద్దకు తీసుక వచ్చినప్పుడు హుజూర్ (స) ఎంతో మృదువుగా, సున్నితముగా నీవు ఎందుకు అంతగా భయపడుచున్నావు ?. వాస్తవానికి నేను కూడ నీ వలే ఒక మానవుడినే కదా!, ఒక వృద్ధురాలి కుమారుడినే కదా! అని ధైర్యం చెప్పారు. ” (మల్ఫూజాత్ సంపుటి, పుట 258)

మరొక సందర్భములో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ప్రదర్శించిన వినమ్రత, విధేయతను గూర్చి హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెల్పుచున్నారు: “ కేవలం గొప్పలకు వెళ్ళి, అనవసరముగా గర్వమును ప్రదర్శిస్తూ ఉండడం కంటే వాటినన్నింటి నుండి దూరం ఉండుటకు ప్రయత్నించవలెను. ఆపై విధేయతను, వినయంను అలవర్చుకోవలెను. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను చూడండి. వాస్తవానికి అందరికంటే ఎక్కువగా గౌరవించబడే మహానుభావులు. వారి విధేయత, వినయంను గూర్చి పవిత్ర ఖుర్ఆన్‌లో పేర్కొనబడింది. ఒక అంధుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధిలో పవిత్ర ఖుర్ఆన్ నేర్చుకునేవాడు. ఒకరోజు హుజూర్ (స) సన్నిధిలో మక్కాకు చెందిన ప్రముఖులు, నగర నాయకులు సమావేశ మైయ్యారు. హుజూర్ (స) వారితో సంభాషించుచుండెను. ఆ సంభాషణల వలన కొంచం ఆలస్యమైనందుకు ఆ అంధుడు అక్కడి నుండి వెళ్ళిపోయెను. చూసినచో ఇదొక సాధరణమైన విషయం. కాని అల్లాహ్ తాలా ఈ విషయంను గూర్చి ఒక ప్రత్యేక అధ్యాయమునే అవతరింపజేశాడు. అందుకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ అంధుని ఇంటికి వెళ్ళి, అతనిని వెంట తీసుకొచ్చి తన శుభప్రదమైన దుప్పటిలో కూర్చోబెట్టినారు. ”

మరల హుజూర్ (అ) ఇలా తెల్పుచున్నారు: “వాస్తవమేమనగా, ఎవరి మనస్సులో దేవుని వైభవం సిద్ధించునో వారు తప్పకుండా వినయత, , విధేయతలు గల వారగుదురు. ఎందుకనగా వారు దేవుని అద్వితీయత పట్ల ఎల్లప్పుడు భయభ్రాంతులకు గురైపోతుంటారు.

ఎవరైతే దేవున్ని గూర్చి ఎక్కువగా తెలుసుకుంటారో వారు అంతే స్థాయిలో భయభ్రాంతులకు గురి అవుతుంటారు. “ ఎందుకనగా ఏ విధముగానైతే అల్లాహ్ తాలా అనుగ్రహించువాడో అదే విధముగా తిరిగి తీసుకొనువాడు కూడ. ఒకవేళ ఏదేని విషయంలో కోపగ్రస్తుడైనచో క్షణంలోనే అతని సర్వస్వాన్ని నాశనం చేయును. అందుకే ఈ విషయాలను గ్రహించుము. వీటిని గుర్తుంచుకొనుము. వాటిని ఆచరించుము. ” (మల్ఫూజాత్ సంపుటి 10, పుట 343–344)

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మనకు చేసిన ఉపదేశము నిశ్చయముగా మనం ఎల్లప్పుడు ఆచరించదగినదై యుండును. కావున హుజూర్ (స) ఉపదేశములు నిశ్చయముగా మనలను ఆలోచించునట్లు చేయవలెను. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకచోట ఇలా తెల్పినారు: మీలో ఎవరు కూడ మీ కర్మల ఫలితముగా మోక్షమును పొందలేరు. అందుకు అనుచరులు ఓ రసూలుల్లాహ్! సల్లల్లాహు అలైహి వసల్లం మీరు కూడనా? అని విన్నవించుకున్నారు. అప్పుడు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అవును అని సమాధానమిస్తూ, నేను కూడ నా కర్మల వలన మోక్షమును పొందలేను. కాని అల్లాహ్ తాలా నన్ను తన కరుణా ప్రపూర్ణమైన నీడలోకి తీసుకొనును అని తెల్పినారు. మరల హుజూర్ (స) ఇలా తెల్పినారు: అందుకే మీరు సరైన నడవడికను నడవండి. ధర్మశాస్త్రముకు ఎల్లప్పుడు సమీపంలో ఉండుము. ఉదయం, సాయంత్రం మరియు రాత్రి వేళలో ప్రార్థనలు చేయండి. ఎల్లప్పుడు మధ్యేమార్గంను అవలంభించండి. అప్పుడే మీరు మీ గమ్యాన్ని చేరుకోలగరు. ప్రార్థనలు చేయండి. మధ్యే మార్గంను అవలంభించుము. (ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 3, పుట 753, హదీస్ 10688. ముసన్నిద్ అబు హురైరహ్ ప్రచురణ ఆలముల్ కుతుబ్ బెహరూత్ 1998).

అన్ని పనులలో మధ్యేమార్గమును అనుసరించాలి. ప్రాపంచికతలో లీనమైపోకూడదు. ప్రాపంచికతను అవసరమైనంత మేరకే అనుసరించమని అల్లాహ్ తాలా ఆదేశించాడు. ఇందులో కూడ మధ్యే మార్గమును అనుసరించాలి. అల్లాహ్‌ను మరిచిపోవద్దు. అల్లాహ్ తాలా హక్కులను చెల్లించు విషయం వచ్చినప్పుడు చెల్లించుటకే ప్రాధాన్యతనివ్వాలి. వ్యాపారం పట్ల కూడ శ్రద్ధను చూపాలి. అందుకు తగినంత సమయాన్ని కూడ కేటాయించాలి. కాని వ్యాపారం దేవునికి పోటిగా నిలబడకూడదు. ఎల్లప్పుడు ధార్మికతకు ప్రాపంచికతపై ప్రాధాన్యత నివ్వాలి. ఇలా ఇచ్చినప్పుడే హుజూర్ (స) తెల్పినట్లుగా మీరు మీ లక్ష్యాన్ని చేరుకుంటారు. అల్లాహ్ తాలా దయ మీకు లభించును. అతని అనుగ్రహం మీకు లభించును. ఈ విషయం ద్వారా మనపై హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి విధేయత బహిర్గతమైనట్లుగానే, వారిలో ఉన్నటు వంటి దైవభీతి, దైవాగ్రహంను గూర్చి కూడ మనకు అర్థమవుతుంది. మరల ఇట్లు తెల్పినారు: నా పరిస్థితియే ఇలా ఉన్నచో మరి మీకు దేవున్ని సంతృప్తి పరుచాలనే, అతని దయను యాచించాలని ఎంతటి చింతన ఉండవలెనో ఆలోచించండి. దేవుని ఈ దయానుగ్రహాలే అతని బహుమతులకు అర్హులను చేస్తాయి. ఏ మార్గం ద్వారా మనం ఆమోదించబడుతామో మనకు తెలియదు. అందుకే అతని దయానుగ్రహాలను పొందడం కొరకు తమ ప్రార్థనలను ఉన్నత విలువలను అలవర్చుకొనుటకు ప్రయత్నించవలెను.

బాహ్యా స్థితిగతులు, మానవుని ముఖ సంకేతాలు అతని గుణగణాలకు అద్దం పట్టును. ఈ విషయమును గూర్చి సహాబాలు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను గూర్చి ఏ విధముగా తెలియజేయు చున్నారో చూడండి. హజ్రత్ బరాఅ బిన్ ఆజిబ్ రజి ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రజలందరిలో ఎక్కువ అందమును కల్గియున్నారు. ఉత్తమ గుణగణాలను కల్గి ఉన్నారు. (సహీ బుఖారి, కితాబు మనాఖిబ్, బాబ్ సిఫతున్నబియూ (స), హదీస్ 3549)

ప్రజలు కొంచం అందముగా ఉన్నచో వారిలో గర్వము మొదలవుతుంది.

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 9 Thursday, 11 JUL 2024 Issue No 28

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

కాని హుజూర్ (స) ఇలా దుఆలు చేసేవారు. ఓ అల్లాహ్! ఏ విధముగానైతే నీవు నన్ను అందముగా పుట్టించావో అదే విధముగా అందమైన జీవితాన్ని ప్రసాదించుము. (ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్. సంపుటి 8, పుట 288, హదీస్ 25736, ముసన్నిద్ ఆయిషా రజి. ప్రచురణ ఆలిముల్ కుతుబ్ బెహ్రూత్ 1998).

నేను ఇప్పుడు ప్రస్తావించిన ఘట్టాలు హుజూర్ (స) గారి జీవితానికి చెందిన కొన్ని విశిష్టతలు. వీటి ద్వారా హుజూర్ (స) గారి జీవిత చరిత్ర మనకు అర్థమవుతుంది. కాని వినమ్రత ఏమిటంటే దేవునితో దుఆ చేయడం. అనగా నా జీవిత చరిత్ర, నా గుణగణాలు, నా ప్రార్థనల ప్రామాణికాలు ఎల్లప్పుడు నీకు, నీ ప్రాణకోటికి నచ్చునట్లుగా మలుచుము అని దుఆ చేయడం.

మరొక అనుచరులు ఇలా సాక్ష్యమిస్తున్నారు: నేను ఆఀ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముఖము కంటే ఎక్కువగా చిరునవ్వు చిందించూ ముఖమును గాని, చిరునవ్వును గాని మరొకరిది చూడలేదు. (సునన్ తిర్మిజి, అబువాబుల్ మనాకిబ్, బాబ్ మా రయిత అహదున్ అక్సర తబస్సుమా హదీస్ 3641).

ఉమ్మే మఃబద్ ఆఀ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి వ్యక్తిత్వంను గూర్చి ఇలా ఉల్లేఖించారు: ఆఀ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను దూరము నుండి చూచినను అందరి కన్న అందముగా కనిపించే వారు. దగ్గరి నుండి చూచినచో ఎంతో మధురమైన పలకరింపులు, అద్భుతమైన గణగణాలు కనిపించును. (ముస్తద్రిక్ అలల్ సహీహైయిన్ లిల్ హాకిమ్, సంపుటి 3, పుట 10-11, కితాబుల్ హిజ్రత్ హదీస్ 4247, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2002).

హజ్రత్ అలీ రజి ఇలా ఉల్లేఖించారు: హుజూర్ (స) ప్రజలందరిలో చాలా విశాలమైన చాతిని కల్గి ఉండేవారు. మాట్లాడు విషయంలో కూడ అందరి కంటే బాగుగా మాట్లాడేవారు. అందరికంటే చాలా అందముగా ఉండేవారు. సమాజిక పరమైన వ్యవహారములో అందరి కంటే ఉన్నతులు , గౌరవనీయులుగా గుర్తించబడేవారు. (సునన్ తిర్మిజి, అబువాబుల్ మనాకిబ్, బాబ్ వస్ఫ్ ఆఖిర్ మిన్ అలీ. హదీస్ 3638)

హుజూర్ (స) గారి ఉత్తమ గుణగణాలకు చెందిన అనేక ఉదాహరణలు గలవు. హుజూర్ (స) గారి గుణగణాలలో ఏ లక్షణమును తీసుకున్నను వాటిలో హుజూర్ (స) పరిపూర్ణముగా, సంతృప్తి కరముగా కనిపించెదరు. ఈ ఆదర్శవంతమైన నడవడికనే అనుసరించమని అల్లాహ్ తాలా మనకు ఆదేశించాడు. కావున మనం ప్రపంచానికి ఇస్లాం మరియు ఆఀ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి వాస్తవమైన ముఖాన్ని పరిచయం చేయాలని భావించుకున్నచో అట్టి ముఖమును తమ ఆచరణల ద్వారా నడవడిక ద్వారా చూపించవలెయును. అప్పుడే మనం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి బైఅత్‌లో చేరిన ఉద్దేశం నెరవేరుతుంది. వారి(అ)ని అల్లాహ్ తాలా ఆఀ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ధర్మమును వ్యాపింపజేయుటకే నేటి కాలంలో అవతరింప జేశాడు.

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఆఀ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి గుణగణాలను గూర్చి ప్రస్తావించుతూ ఇలా తెల్పినారు: " పవిత్ర ఖుర్‌ఆన్‌ఆలో హజ్రత్ ఖాతముల్ అన్బియా సల్లల్లాహు అలైహి వసల్లం గురించి తెలుపబడిన ఉత్తమ గుణగణాలు హజ్రత్ మూసా (అ) కంటే వేలాది రెట్లు ఎక్కువ స్థాయిలో గలవు. ఎందుకనగా అల్లాహ్ తాలా ఇలా తెల్పినాడు: వివిధ ప్రవక్తలలో లభించునట్టి ఉత్తమ గుణగణాలన్ని హజ్రత్ ఖాతముల్ అన్బియా సల్లల్లాహు అలైహి వసల్లంలో మమేకమైయ్యాయి. పైగా ఆఀ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను గూర్చి ఇన్నక లఅలా ఖుల్కిన్ అజీమ్ (ఖలమ్:5) అనగా నీవు గుణగణాలలో శిఖర స్థాయికి చేరుకున్నావు అని కూడ పేర్కొనడం జరిగింది. గొప్పది అనే పదంతో పాటు ఏ వస్తువును పొగిడిన కూడ అది అరబ్ జాతీయతలో దాని శిఖర స్థాయికి అది చేరుకున్నదని అర్థం. ఉదాః ఒకవేళ ఇది ఒక గొప్ప వృక్షము అని పేర్కొనబడినచో దాని అర్థమేమనగా, ఒక వృక్షము ఎంత ఎత్తుకు ఎదుగగలదో, ఎంత మందముగా వ్యాపించ గలదో, ఏ మేరకు విస్తరించగలదో అవన్నియు ఈ చెట్టులో గలవని అర్థం. అలాగే ఈ సూక్తిని కూడ అర్థం చేసుకోవలెను. ఒక మానవునికి ఏ స్థాయి మేరకు ఉత్తమ గుణగణాలు, విశిష్టతలు అలవడుతాయో, అవన్నియు సంపూర్ణ స్థాయిలో ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంలో గలవు అని అర్థం. కావున ఇది ఎంత గొప్ప పొగడ్తొ అనగా ఇంతకు మించిన పొగడ్తొ అంటూ మరొకటి సాధ్యము కాదు.

(బరాహీనే అహ్మదియ్య, భాగం 4, రుహాని ఖజాయిన్ సంపుటి 1, పుట 606, అనుబంధము సంఖ్య 3)

మరల హుజూర్ (అ) ఇట్లు తెల్పుచున్నారు: "ఒక మానవుడు తన మొత్తం ఉనికితో, తన లక్షణాలతో, తన ఆచరణలతో, తన కర్మలతో, తన ఆధ్యాత్మికతతో, తమ పవిత్రమైన శక్తిసామర్థ్యములతో పూర్తి స్థాయిలో సంపూర్ణతకు చెందిన ఉదాహరణను విజ్ఞానపరంగా, ఆచరణల పరంగా, సత్యపరంగా, నిలకడ పరంగా ప్రదర్శించి ఒక సంపూర్ణ మానవుడిగా గుర్తించబడ్డారు. ............ఆ మానవుడు అందరి కంటే సంపూర్ణుడు. సంపూర్ణ మానవుడు, సంపూర్ణ ప్రవక్త, పరిపూర్ణమైన శుభములతో అవతరించాడు. వారి ఆధ్యాత్మిక అవతరణ వలన మరియు పుణ్య పాపముల వివరణల వలన ప్రపంచపు ప్రథమ ప్రళయదినము బహిర్గతమైనది. నిర్జీవంగా పడి ఉన్న ఒకలోకం మొత్తం వారి ఆగమనం వలన జీవం పోసుకుంది. ఆ శుభప్రదమైన ప్రవక్త, ఖాతముల్ అన్బియా, గత ప్రవక్తల నాయకుడు, సందేశహరులందరి నాయకుడు, ప్రవక్తలందరికి గర్వకారకుడే జనాబ్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం. ఓ మా ప్రియమైన అల్లాహ్! ఈ మా ప్రియమైన ప్రవక్తపై ప్రపంచం ఆరంభమైన నాటి నుండి నేటి వరకు ఎవరిపై కురిపించని కరుణను, దరూద్‌ను పంపుము, కురిపించుము. ఒకవేళ ఈ వైభవోపేతమైన ప్రవక్త ఈ ప్రపంచములో అవతరించనిచో ఈ ప్రపంచములో అవతరించిన తక్కువ పరిధి గల ప్రవక్తలు అనగా యూనుస్, అయ్యూబ్, మరియమ్మ కుమారుడైన ఏసు, మలాకి, యహయా, జకరియ్యా వంటి వారి సత్యతపై మన వద్ద ఎలాంటి ఆధారాలు ఉండేవి కావు. వాస్తవానికి వీరందరు దైవ నిర్ణయితలు, పవిత్రులు, దైవ ప్రేమికులు. ఆ మహా ప్రవక్త ఉపకారం వలనే ప్రపంచములో వీరందరు కూడ సత్యవంతులుగా గుర్తించబడు చున్నారు.

అల్లాహుమ్మ సల్లి వసల్లిం వ బారిక్ అలైహి వ ఆలిహి వ అస్హాబిహి అజ్మయీన వ అఖిరిరా దఅవానా అనిల్ హందులిల్లాహి రబ్బిల్ ఆలమీన్.

(అత్మామే ఉజ్జత్, రుహాని ఖజాయిన్ సంపుటి 8, పుట 308)

అల్లాహ్ తాలా ఈ సంపూర్ణ ప్రవక్త సమాజంలో చేరినందున ఇట్టి సమాజపు హక్కులన్నింటిని చెల్లించు భాగ్యమును, మరియు అందమైన తెజోవంతమైన ముఖపర్వస్సును ప్రపంచం ముందు ప్రవేశపెట్టి ప్రపంచమును అంధాకారము నుండి దూరము చేయు భాగ్యమును కూడ కల్పించుగాకా! అల్లాహ్ తాలా ఇందకు మనందరికి అవకాశమును కల్పించుగాకా! ఆమీన్.

దుఆ చేయండి. .... దుఆ.......

కృతజ్ఞతలతో...అల్ ఫజల్ ఇంటర్‌నేషనల్ వార పత్రిక,

ఆగష్టు 13, 2019.

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**
**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**
**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలవు).**

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz